teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

## ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు పూర్తి

ఈ సందర్భంగా 17 ప్రధాన పథకాలపై పోస్టర్ విడుదల
గాంధీ భవన్ లో ఆవిష్కరించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్



ములుగు | సంపుటి : 03 | సంచిక : 357 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 21 మే 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

ఇద్దరు దివ్యంగులు వివాహం చేసుకుంటే ప్రభుత్వ ప్రోత్సాహం

ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
ప్రోత్సాహకం అందేలా జీవో జారీ చేయాలి
ఉన్నతాధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు



హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై ఇద్దరు దివ్యంగులు వివాహం చేసుకుంటే ప్రోత్సాహం అందించాలని ప్రభుత్వం

మిగతా 2 లో

## ఐఏఎస్ అధికారులు తీరుపై సీఎస్ సీరియస్



సర్వీస్ హెూదాకు తగనిది ఏదీ చేయొద్దు
ఐఏఎస్ అధికారులకు సీఎస్ రామకృష్ణా రావు సూచనలు

02

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా చిన్న సన్నకారు రైతులు ప్రభుత్వ భూముల్లో, ఫారెస్ట్ భూముల్లో సాగు చేస్తూ ఉన్నారు. ఈ నేపథ్యంలో అట్టి సాగు భూమి మాదంటే మాదని అటు ప్రభుత్వం.. ఇటు ఫారెస్ట్ అధికారులు తర్జన బర్జన అవుతూ మధ్యలో రైతులకు తలనొప్పిగా మారిన సంఘటనలో ఎన్నో ఉన్నాయి. ఈ పరిష్కారం కెసిఆర్ ప్రభుత్వం లోని ధరణి తేల్చలేకపోయిందనే చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతులకు మేలు చేస్తాం అని చెప్పిన మాటను నిలపెట్టుకునే విధంగా కార్యాచరణ ప్రారంభించిది. ప్రస్తుతం ప్రభుత్వ భూమిసాగు చేస్తున్న రైతుల గుండెలపై కుంపటిగా పట్టాలు అవుతాయా.. లేదా, భూమి దక్కుతుందా.. లేదా అనే సమస్య నుండి గట్టేక్కించే ఒక నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంది. సర్వే ద్వారా అర్హులైన రైతులకు ఆశలు చిగురించే ప్రకటన చేసింది. ఇది అర్హులైన రైతులకు తీపి కబురే అని చెప్పాలి.

## ప్రభుత్వ, ఫారెస్ట్ భూముల సాగుపై
# సర్కార్ క్లారిటీ

### ప్రభుత్వ, ఫారెస్ట్ భూముల గట్ల పంచాయితీ తెలుస్తాం

సర్వే ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం
ప్రభుత్వ భూముల్లో సాగు జాబితాను సిద్ధం చేస్తున్నాం
వారికి జూన్ 2న సీఎం చేతుల మీదుగా సాగుకు పట్టాలు
మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి





తెలంగాణ బ్యూరో, మే 20 (తీన్మార్ న్యూస్): ధరణి పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నిలువునా దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. అందుకే ప్రజలు కోరుకున్న విధంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. మంగళవారం మంచిర్యాలలో భూభారతి అవగాహన సదస్సుకు హాజరైన మంత్రి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో మన అధికార బృందం పర్యటించి, అక్కడి రెవెన్యూ చట్టాలను పరిశీలించి వాటిలోని మంచిని తీసుకుని భూభారతి తెచ్చామని తెలిపారు. ఈ చట్టాన్ని తయారు చేయడానికే 6 నెలల సమయం పట్టిందని, మొదటి విడతగా 4 మండలాల్లో చేపట్టిన పైలెట్ ప్రాజెక్టులో వచ్చిన సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం సాదాబైనామా కింద దరఖాస్తులు స్వీకరించినా సమస్యలు పరిష్కరించలేదని, 2020 ఆర్వోఆర్ చట్టంలో సాదాబైనామా పెట్టలేదన్నారు. సాదాబైనామా అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని, కోర్టు నుంచి క్లియరెన్స్ వచ్చిన వెంటనే

మిగతా 2 లో



## కాళేశ్వరం కేసులో
# సంచలన పరిణామం

మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు
జూన్ 5న విచారణకు హాజరు కావాలని ఆదేశాలు
హారీష్ రావు, ఎంపీ ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ

హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం కేసులో సంచలన పరిణామం చోటు చేసుకుంది. జూన్ 5న విచారణకు హాజరు కావాలని మాజీ సీఎం కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చింది. అలాగే మాజీ మంత్రి హారీష్ రావు, ఎంపీ ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ చేసింది. జూన్ 6న హరీశ్ రావు, జూన్ 9న ఈటల రాజేందర్ కమిషన్ ఎదుట విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. నాటి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై కమిషన్ విచారణ తుది దశకు

మిగతా 2 లో

## హైదరాబాద్ మెట్రో కీలక నిర్ణయం

పెంచిన చార్జీలను రూ.10 శాతం తగ్గించిన యాజమాన్యం
తగ్గింపు చార్జీలు మే 24 నుంచి అమలులోకి వస్తాయని ప్రకటన



.. వివరాలు 2లో



## వక్ఫ్ సవరణ చట్టంపై సీజేఐ కీలక వ్యాఖ్యలు

స్పష్టమైన సందర్భం వెల్లడికానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదు
విచారణ చేసిన సీజేఐ బీఆర్ గవాయ్ ధర్మసనం

న్యూ ఢిల్లీ, మే 20 (తీన్మార్ న్యూస్): వక్ఫ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం

మిగతా 2 లో



కీలక ఘట్టానికి చేరుకున్న సుందరీమణుల
## పోటీలు

అంగరంగ వైభవంగా జరుగుతున్న పోటీలు
మిస్ వరల్డ్ కిరీటాన్ని కోసం అందాల భామల పోటాపోటీ
నేడు జరుగునున్న కాంటినెంటల్ ఫినాలే

.. వివరాలు 2లో



## అంగన్వాడీల సమస్యలపై సీఎంకి బహిరంగ లేఖ

మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదు
వారికి నిజమైన గౌరవం కావాలి
మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం

హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదు వారికి నిజమైన గౌరవం కావాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం మినీ అంగన్వాడీల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ

మిగతా 2 లో


















## సొల్లు కార్చుకుంటూ తిరుగుతున్న మంత్రులు, అధికారులు

ఉద్యోగుల జీతాలు పెంచరు కానీ.. అందాల భామల కోసం కోట్ల ఖర్చు
అందాల భామల పర్యటనవేళ సీపీఐ నేత నారాయణ షాకింగ్ కామెంట్స్
ప్రభుత్వ చర్యలపై తీవ్ర విమర్శలు గుప్పించిన సీపీఐ నేత నారాయణ

.. వివరాలు 2లో

## రైతులకు ప్రభుత్వ, ఫారెస్ట్ భూముల గట్ల పంచాయితీ

సర్వే ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం
ప్రభుత్వ భూముల్లో సాగు జాబితాను సిద్ధం చేస్తున్నాం
వారికి జూన్ 2న సీఎం చేతుల మీదుగా సాగుకు పట్టాలు
మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

02

## గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదం ఘటనపై సర్కార్ కీలక నిర్ణయం

ఆరుగురితో కమిటీ ఏర్పాటు చేసినట్లు ప్రకటన
ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): ప్రాణాలు బలిగొన్న హైదరాబాద్ గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదం ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై

మిగతా 2 లో

## కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం పట్ల ఖండించిన ఎమ్మెల్సీ కవిత

కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడం సమంజసం కాదు
రేవంత్ ప్రభుత్వ కుట్రపూరిత చర్యగా ఆరోపణలు
నోటీసులు జారీ చేయడంపై మండిపడ్డ ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించారు. ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ మీద దురుద్దేశంతో,

మిగతా 2 లో

## సెల్‌ఫోన్ల రికవరీలో తెలంగాణ పోలీస్‌శాఖ టాప్

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 78 వేల114 సెల్‌ఫోన్లు రికవరీ

తెలంగాణ బ్యూరో, మే 20 (తీన్మార్ న్యూస్): సెల్‌ఫోన్ల రికవరీలో తెలంగాణ పోలీస్‌శాఖ టాప్ ప్లేస్ సాధించింది. దేశవ్యాప్తంగా అత్యధికంగా సెల్ ఫోన్లను రికవరీ చేసి టాప్ లో నిలిచింది. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌లో

మిగతా 2 లో

# ప్రభుత్వ, ఫారెస్ట్ భూముల సాగుపై సర్కార్ క్లారిటీ



మొదటి పేజీ తరువాయి

సమస్యను చిత్తశుద్ధితో పరిష్కరిస్తామన్నారు.

**జూన్ 2న రైతులకు పట్టాలు**

రైతులకు ప్రభుత్వ, ఫారెస్ట్ భూముల మధ్య గట్ల పంచాయితీలు ఉన్నాయని, సర్వే చేయించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అతి త్వరలో చూపిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటున్న పేద రైతుల జాబితాను సిద్ధం చేసి వారికి జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ చేతుల మీదుగా సాగుకు పట్టాలు ఇవ్వనున్నట్టు చెప్పారు. అలాగే జూన్ 2 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గ్రామాలకు ఎమ్మార్వో స్థాయి అధికారులు వచ్చి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. అన్యాక్రాంతానికి గురైన పేదల భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకుని వాటిని తిరిగి పేదలకే పంచుతుందని తెలిపారు. రైతుల కష్టాలు తెలిసిన మీరు ఈ చట్టాన్ని రైతులకు చుట్టంలా మార్చాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.

**కేసీఆర్ చేసిన అప్పుల కుప్ప**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, కేసీఆర్ రూ.8.19 లక్షల కోట్లు అప్పులు చేసి మన నెత్తిన పెట్టిపోయారని పొంగులేటి తెలిపారు. అయినా గత ప్రభుత్వం చేసిన అన్ని కార్యక్రమాలు కొనసాగిస్తూనే అదనంగా ఎన్నికల హామీలు అమలు చేస్తున్నామన్నారు. పేదలకు మంచి చేయాలనే తాపత్రయం ఉన్న ఈ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో అండగా ఉండాలని మంత్రి కోరారు.

## హైదరాబాద్ మెట్రో కీలక నిర్ణయం

హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మెట్రో యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల పెంచిన చార్జీలను రూ.10 శాతం తగ్గించింది. మూడు మెట్రో కారిడార్లలోని అన్ని చార్జీల జోన్ లలో కొత్తగా సవరించిన చార్జీలపై ఈ తగ్గింపు ప్రకటించింది. తగ్గించిన చార్జీలు మే 24 నుంచి అమలులోకి వస్తాయని ప్రకటించింది. ఎఫ్ఎఫ్ సీ సిఫార్సుల ఆధారంగా చార్జీల సవరణ జరిగిందని పేర్కొంది. ఈ పరిణామంపై ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ ఎండీ, సీఈవో కేవీబీ రెడ్డి మాట్లాడుతూ ఎల్ అండ్ టీ మెట్రో రైలు బాధ్యతాయుతమైన పట్టణ రవాణా ఆపరేటర్ గా హైదరాబాద్ ప్రజలకు సమర్థవంతమైన సరసరమైన ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు కట్టుబడి ఉందని చెప్పారు. మెట్రో కార్యకలాపాలు స్థిరంగా కొనసాగేందుకు చార్జీల సవరణ అనివార్యం అయిందని అయినప్పటికీ ప్రయాణికులపై పడుతున్న ఆర్థిక ప్రభావాన్ని మేము అర్థం చేసుకుని చార్జీల తగ్గింపు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాగా ఇటీవలే మెట్రో యాజమాన్యం చార్జీలను పెంచింది. కనీస చార్జీ రూ.10 నుంచి రూ. 12 కు గరిష్ట చార్జీ రూ. 60 నుంచి 75 కు పెంచింది. చార్జీల పెంపుపై ప్రయాణికులు, ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా పెంచిన చార్జీలను సవరిస్తూ నిర్ణయం తీసుకుంది.

## వక్ఫ్ సవరణ చట్టంపై సీజేఐ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

మంగళవారం నాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరఫు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. వాటిలో వక్ఫ్ బై యూజర్, వక్ఫ్ కౌన్సిల్, స్టేట్ వక్ఫ్ బోర్డులకు ముస్లిమేతరుల నామినేషన్, వక్ఫ్ కింద ప్రభుత్వ భూముల గుర్తింపు వంటివి ఉన్నాయి. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా, మంగళవారం నాడు విచార సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధాం దాఖలు చేశామన్నారు. అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు.

**అభ్యంతరం తెలిపిన సిబాల్, సింఘ్వి**

ఇందుకు పిటిషనర్ల తరఫు హాజరైన సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి అభ్యంతరం తెలిపారు. ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వొచ్చో పరిశీలిస్తామని గత సీజేఐ (సంజీవ్ ఖన్నా) చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు. వక్ఫ్ భూములను లాక్కోవడానికే చట్టం తెచ్చారని సిబాల్ వాదించారు. ఎలాంటి ప్రక్రియ లేకుండా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశమన్నారు. వక్ఫ్‌ను క్రియేట్ చేయాలంటూ ఒక వ్యక్తి కనీసం ఐదేళ్లు ఇస్లాంలో ఉండాలనే షరతును సిబాల్ ప్రస్తావించారు. నేను మరణశయ్యపై ఉండి వక్ఫ్ ఏర్పాటు చేయాలనుకుంటుంటే ముస్లింగా ఉన్నట్టు ప్రూవ్ చేసుకోవాలి. ఇది రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు. ఇది ఖచ్చితంగా వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకునే చట్టమేనని వాదించారు. సీజేఐ ఇందుకు స్పందిస్తూ, పార్లమెంటులో ఆమోదించిన చట్టానికి రాజ్యాంగబద్ధత ఉంటుందని, స్పష్టమైన సందర్భం వెల్లడికానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోలేవని అన్నారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితిలో ఇంతకంటే తాము ఏమీ చెప్పాలనుకోవడం లేదని స్పష్టం చేశారు.

## ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు పూర్తి



హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు పూర్తైన సందర్భంగా 17 ప్రధాన పథకాలపై పోస్టర్ విడుదల చేశారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. 17 నెలల పాలనలో అమలులోకి తెచ్చిన 17 ప్రధాన సంక్షేమ పథకాల కరపత్రాలను గాంధీ భవన్ లో ఆవిష్కరించారు. టీపీసీసీ కార్యదర్శి బోడు రాకేష్ కుమార్ రూపొందించిన ఈ కరపత్రాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కోసం పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ పోస్టర్లను వినియోగించనున్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం 17 నెలల పాలనలో సంక్షేమం అనే పేరున ఈ పోస్టర్లను విడుదల చేశారు.

## రైతులకు ప్రభుత్వ, ఫారెస్ట్ భూముల గట్ల పంచాయితీ



మంచిర్యాల, మే 20 (తీన్మార్ న్యూస్): ధరణి పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నిలువునా దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. అందుకే ప్రజలు కోరుకున్న విధంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. మంగళవారం మంచిర్యాలలో భూభారతి అవగాహన సదస్సుకు హాజరైన మంత్రి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో మన అధికార బృందం పర్యటించి, అక్కడి రెవెన్యూ చట్టాలను పరిశీలించి వాటిలోని మంచిని తీసుకుని భూభారతి తెచ్చామని తెలిపారు. ఈ చట్టాన్ని తయారు చేయడానికే 6 నెలల సమయం పట్టిందని, మొదటి విడతగా 4 మండలాల్లో చేపట్టిన పైలెట్ ప్రాజెక్టులో వచ్చిన సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం సాదాబైనామా కింద దరఖాస్తులు స్వీకరించినా సమస్యలు పరిష్కరించలేదని, 2020 ఆర్వోఆర్ చట్టంలో సాదాబైనామా పెట్టలేదన్నారు. సాదాబైనామా అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని, కోర్టు నుంచి క్లియరెన్స్ వచ్చిన వెంటనే సమస్యను చిత్తశుద్ధితో పరిష్కరిస్తామన్నారు.

**జూన్ 2న రైతులకు పట్టాలు**

రైతులకు ప్రభుత్వ, ఫారెస్ట్ భూముల మధ్య గట్ల పంచాయితీలు ఉన్నాయని, సర్వే చేయించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అతి త్వరలో చూపిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటున్న పేద రైతుల జాబితాను సిద్ధం చేసి వారికి జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ చేతుల మీదుగా సాగుకు పట్టాలు ఇవ్వనున్నట్టు చెప్పారు. అలాగే జూన్ 2 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గ్రామాలకు ఎమ్మార్వో స్థాయి అధికారులు వచ్చి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. అన్యాక్రాంతానికి గురైన పేదల భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకుని వాటిని తిరిగి పేదలకే పంచుతుందని తెలిపారు. రైతుల కష్టాలు తెలిసిన మీరు ఈ చట్టాన్ని రైతులకు చుట్టంలా మార్చాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.

**కేసీఆర్ చేసిన అప్పుల కుప్ప**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, కేసీఆర్ రూ.8.19 లక్షల కోట్లు అప్పులు చేసి మన నెత్తిన పెట్టిపోయారని పొంగులేటి తెలిపారు. అయినా గత ప్రభుత్వం చేసిన అన్ని కార్యక్రమాలు కొనసాగిస్తూనే అదనంగా ఎన్నికల హామీలు అమలు చేస్తున్నామన్నారు. పేదలకు మంచి చేయాలనే తాపత్రయం ఉన్న ఈ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో అండగా ఉండాలని మంత్రి కోరారు.

## అంగన్వాడీల సమస్యలపై సీఎంకి బహిరంగ లేఖ



మొదటి పేజీ తరువాయి

కార్యకర్తలున్నారని, వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారని తెలిపారు. మినీ అంగన్వాడీల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసిందన్నారు. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా సీతక్క ప్రమాణ స్వీకారం చేసి మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేశారని గుర్తుకు చేశారు. 2023 డిసెంబర్ 15న ఇదే విషయంపై జీవో కూడా జారీ చేశారని తెలిపారు. కానీ, అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో దాన్నే కాపీ కొట్టి కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారని విమర్శించారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు అంగన్వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మినీ అంగన్వాడీ జీతం రూ.7,800కి తగ్గించి, 2025 ఏప్రిల్ వరకు అదే జీతం చెల్లించిందని వివరించారు. ఈ విధంగా, మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గత ఏడాదిగా పాత జీతానికే పని చేపించుకున్నారని ఆరోపించారు. జీతాన్ని 13,650 రూపాయల నుంచి తిరిగి 7,800కి తగ్గించడం దారుణమన్నారు. పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమో అని అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొట్టిందని ఆరోపించారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారిని ఎందుకు ఇవ్వడం లేదు? అని ప్రశ్నించారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలని, మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## కాళేశ్వరం కేసులో సంచలన పరిణామం

మొదటి పేజీ తరువాయి

చేరుకోవడంతో తెలంగాణ ప్రభుత్వం కమిషన్ గడువును 2025 జూలై 31 వరకు పొడిగించింది. ఈ విచారణ నివేదిక సమర్పణ కోసం కాళేశ్వరం కమిషన్ సన్నాహాలు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు, అవినీతి ఆరోపణలు రావడంతో జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలో కమిషన్ విచారణ కొనసాగిస్తుంది. ఈ విచారణ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ లోపాలు, డిజైన్, నాణ్యత, ఆర్థిక, విధానపర అంశాలపై దృష్టి సారించింది. అయితే కేసీఆర్ గతంలో నరసింహారెడ్డి కమిషన్ విచారణను న్యాయస్థానంలో సవాలు చేసి, దాని చైర్మన్‌ను తొలగించారు. ఈ నేపథ్యంలో, జస్టిస్ ఘోష్ కమిషన్ జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో మాజీ సీఎం, మాజీ మంత్రులకు నోటీసులు ఇవ్వడం రాష్ట్రంలో సంచలనంగా మారింది.

## దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

మొదటి పేజీ తరువాయి

నిర్ణయించింది. దీంతో వారికి సైతం రూ. లక్ష ఆర్థిక సహాయం వర్తింప చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే గతంలో ఒకరు దివ్యాంగులు మరొకరు సాధారణ వ్యక్తిని వివాహం చేసుకుంటేనే రూ. లక్ష ఆర్థిక సాయం ప్రభుత్వం నుంచి అందేంది. అయితే ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే ఈ ఆర్థిక సాయం వర్తించేది కాదు. ఈ విషయం మహిళా శిశు, వయవృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి సీతక్క దృష్టికి ఇటీవల వెళ్లింది. దీంతో ఆమె వెంటనే స్పందించారు. ఇకపై ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే ఈ ప్రోత్సాహకం అందేలా జీవో జారీ చేయాలని ఆ శాఖ ఉన్నతాధికారులను మంత్రి సీతక్క మంగళవారం ఆదేశించారు. ఆ క్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## ఐఏఎస్ అధికారులు తీరుపై సీఎస్ సీరియస్

హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): వివిధ సభలు, సమావేశాల్లో కొందరు ఐఏఎస్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుతోపాటు వారి ప్రవర్తనపై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సీరియస్ అయ్యారు. సర్వీస్ హోదాకు తగనిది ఏది చేయ వద్దంటూ ఐఏఎస్ అధికారులకు ఆయన సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవంటూ కాస్తా ఘాటుగా వారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఆ క్రమంలో ఐఏఎస్ అధికారులకు ఆయన పలు సూచనలు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు

## గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదం ఘటనపై సర్కార్ కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

సమగ్ర విచారణ జరుపుతూ ఆరుగురు ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, ఫైర్ డీజీ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, టీఎస్ఎస్ పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ తో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అగ్నిప్రమాదంపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి నివేదికను ముఖ్యమంత్రికి ఇవ్వాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు సూచనలు ఇవ్వాలని కమిటీకి సూచించారు.

## కీలక ఘట్టానికి చేరుకున్న సుందరీమణుల పోటీలు

హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): 72వ మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ పోటీలు గత 28 రోజుల పాటు వివిధ ప్రదేశాలలో నిర్వహించబడుతున్నాయి. 109 దేశాల ముద్దుగుమ్మలు మిస్ వరల్డ్ కిరీటాన్ని సొంతం చేసుకునేందుకు పోటీపడుతున్నారు. భారత్ తరపున రాజస్థాన్‌కు చెందిన 21 ఏళ్ల నందిని గుప్తా పోటీలో ఉన్నారు. అయితే ప్రపంచ సుందరీమణుల పోటీలు కీలక ఘట్టానికి చేరుకున్నాయి. హైదరాబాద్ రాయదుర్గంలోని టీ-హబ్‌లో మంగళవారం, బుధవారం కాంటినెంటల్ ఫినాలేలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం టీ-హాబ్‌ను ప్రపంచ సుందరీమణులు సందర్శించి సందడి చేశారు. మంగళవారం నుంచి మిస్ వరల్డ్ కాంటినెంటల్ ఫినాలే టీ-హబ్‌లో జరుగుతుంది. ఇందులో భాగంగా అమెరికా, కరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా-ఓషియానా క్లస్టర్‌ల నుంచి అంశాల వారీగా ఎంపిక మొదలైంది. సోమవారం నిర్వహించిన సెకండ్ రౌండ్ కాంపిటీషన్ నుంచి 48 మందిని ఎంపిక చేయగా నేపాల్, హైతీ, ఇండోనేషియా కంటెస్టెంట్ల ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలకు సంబంధించి విన్నర్‌ను ఈనెల 31న ప్రకటిస్తారు. తెలంగాణలో ఈ మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించడం వల్ల రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిపెడుతూ, సాంస్కృతిక, పర్యాటక రంగాలను ప్రోత్సహిస్తున్నాయి.

## సెల్‌ఫోన్ల రికవరీలో తెలంగాణ పోలీస్‌శాఖ టాప్


మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఆలస్యంగా జాయిన్ అయినప్పటికీ తెలంగాణ పోలీస్ శాఖ ఈ ఫీట్ సాధించినట్లు ప్రకటన వెలువరించింది. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు 78 వేల114 సెల్‌ఫోన్ల రికవరీ చేశారు పోలీసులు. అందులో హైదరాబాద్ కమిషనరేట్ లో 11 వేల879, సైబరాబాద్ కమిషనరేట్ లో 10 వేల385, రాచకొండ కమిషనరేట్ లో 8 వేల681 ఫోన్లను రికవరీ చేశారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్లు రికవరీ చేసిన పోలీసులను అభినందించారు డీజీ-సీఐడీ శిఖా గోయల్.

**CEIR పోర్టల్ ఏ రాష్ట్రం ఎప్పుడు జాన్ అయ్యింది.?**

CEIR పోర్టల్ కేంద్ర ప్రభుత్వం 2022, సెప్టెంబర్ 5న ఏర్పాటు చేసింది. పైలట్ ప్రాజెక్టు కింద మొదట కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీతో పాటు ఈశాన్య రాష్ట్రాలు జాయిన్ అయ్యాయి. తెలంగాణ రాష్ట్రం 227 రోజుల తర్వాత అంటే 2023 ఏప్రిల్ 19 ఈ పోర్టల్ లో చేరింది. 227 రోజుల తర్వాత ఈ పోర్టల్ లో చేరినప్పటికీ తెలంగాణ అత్యధిక ఫోన్ల రికవరీతో టాప్ ప్లేస్ నిలవడం విశేషం. 2025 మే19 వరకు మొత్తం 78 వేల114 సెల్‌ఫోన్ల రికవరీ చేసి రికార్డు క్రియేట్ చేసిందని ఈ సందర్భంగా డీజీ శిఖాగోయల్ తెలిపారు.

## సొల్లు కార్చుకుంటూ తిరుగుతున్న మంత్రులు, అధికారులు



హైదరాబాద్, మే 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ, హైదరాబాద్ నగరం అంతా అందాల భామల చుట్టేతిరుగుతోందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన హైదరాబాద్‌లో స్టేట్ పార్టీ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడారు. అందాల భామల వెనుక అధికారులు, మంత్రులంతా సొల్లు కార్చుకుంటూ తిరుగుతున్నారని హాట్ కామెంట్స్ చేశారు. కార్పొరేట్ కంపెనీకి అమ్ముడు పోయారని, సిగ్గుండాలి కొంచమైనా అని విమర్శించారు. ప్రభుత్వం ఉద్యోగుల జీతాలు పెంచరు కానీ.. అందాల భామల కోసం కోట్లల్లో ఖర్చు పెట్టేది సొల్లు కార్చుకోవడానికా.. అని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. దేశానికి మోడీ ప్రధానినా.. ట్రంప్ ప్రధానినా.. అనేది ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. ఇష్టం ఉన్న లేకున్న దేశ ప్రధాని మోడీనే అని, కానీ ఆయన ప్రధానిలా ప్రవర్తించడం లేదని నారాయణ విమర్శించారు. దేశానికి ట్రంప్ డీ ఫ్యాక్టో ప్రధానిగా ఉన్నారని, మోడీ డీ యాక్టివ్ ప్రధానిగా ఉన్నారని అలా ఉండటం దురదృష్టకరమన్నారు.

## కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం పట్ల ఖండించిన ఎమ్మెల్సీ కవిత



మొదటి పేజీ తరువాయి

కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు కాంగ్రెస్ కమిషన్ అని అన్నారు.

కాళేశ్వరం ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించిన బృహత్ ప్రాజెక్టు. తెలంగాణ ప్రజల తరతరాల దాహార్తిని తీర్చడానికి, తెలంగాణ పొలాల్లోకి గోదావరి నీళ్లను గళగళా తరలించడానికి కట్టిన ప్రాజెక్టు అని కవిత అన్నారు. తాను కలలు గన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ కట్టిన ప్రాజెక్టే కాళేశ్వరం. ఎన్ని కమిషన్లను ఏర్పాటు చేసినా కాలక్రమంలో తప్పకుండా న్యాయం గెలుస్తుందని అన్నారు. నిజాలన్నీ బయటకు వస్తాయి. రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఈటల రాజేందర్‌కు మంగళవారం నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసుల్లో జూన్ 5న కేసీఆర్, 6న హరీశ్ రావు, 9వ తేదీన ఈటల రాజేందర్ విచారణకు రావాలని ఆదేశించింది. తాము పంపించిన నోటీసులకు 15 రోజుల్లో రిప్లై ఇవ్వాలని సూచించింది.

# పెద్దమందడి మండల అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడి ఎన్నిక

**ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య వారధిగా ఉంటా**

**ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తా.**

**నక్క కృష్ణ యాదవ్ అఖిలపక్ష ఐక్యవేదిక మండల అధ్యక్షుడు**





పెద్దమందడి మే20 తీన్మార్ న్యూస్: పెద్దమందడి మండల కేంద్రంలో, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్, ఆధ్వరంలో మండల అధ్యక్షుడి గా, అల్వాల గ్రామానికి చెందిన, నక్క కృష్ణ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అవినీతి అంతం కావాలి. మట్టి, ఇసుక, మాఫియా, అంతం కావాలి. ప్రజా సమస్యలపైనే దృష్టి పెట్టాలి. అధికారులకు ప్రజా-ప్రతినిధులకు పిలుపునిచ్చిన అఖిలపక్ష ఐక్యవేదిక. మండల కమిటీ వేసిన, అనంతరం సతీష్ యాదవ్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ

అఖిలపక్ష ఐక్యవేదిక వారోత్సవాల్లో భాగంగా మండల కమిటీలు వేస్తూ, మంగళవారం పెద్దమందడి మండలంలో, కృష్ణ యాదవ్ ను అధ్యక్షునడి గా ప్రకటించి, ఆయనతో పాటు ప్రధాన కార్యదర్శిగా చెన్నకేశవులను, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం ను, నియమించామని, రాబోవు రోజుల్లో పెద్దమందడి మండలంలో ప్రజల తరపున ఈ కమిటీ పోరాడుతుందని ప్రజా సమస్యలపై వినూత్నంగా పోరాడుతుందని, గ్రామ కమిటీలు కూడా మండల కమిటీ వేస్తుందని. అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తుందని ఈనెల 24న జరిగే మాజీ ఎమ్మెల్యే జయ రాములు గారి వర్ధంతిని అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు కుల సంఘాలు విధిగా పాల్గొని ఘనంగా నివాళులు అర్పించాలని సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు. నక్క కృష్ణ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి, నన్ను పెద్దమందడి మండల ఐక్యవేదిక అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు, ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ వారందరి సహకారంతో, పెద్దమందడి మండల పరిధిలోని ఉన్నటువంటి ప్రజల సమస్యల పట్ల, సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వానికి- ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని, అదేవిధంగా ప్రజా సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు, జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు. వారోత్సవాల్లో భాగంగా అన్ని మండల కమిటీలు జూన్ 1 లోగా పూర్తి చేసుకుంటామని ఆ తర్వాతనే ప్రజా సదస్సు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, తో పాటు పెద్దమందడి మండల నూతన అధ్యక్షుడు నక్క కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, శ్రీశైలం, వెంకటేశ్వర్లు గౌనికాడి యాదయ్య, పుల్లన్న యాదవ్, బొడ్డుపల్లి సతీష్, సంద రామస్వామి, కురుమూర్తి, శివకుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



దేవరకద్ర ప్రతినిధి,మే20(తీన్మార్ న్యూస్) : కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సిపిఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు డిమాండ్ చేశారు. %ఎ%మంగళవారం నాడు వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో హమాలీలు మరియు గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రనికి ముందు తర్వాత కాలంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలలో 29 చట్టాలను రద్దుచేసి వేతనల కోడ్ పారిశ్రామిక సంబంధాల కోడ్ వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ సామాజిక భద్రత కోడ్లను రూపొందించారు. దీనిలో కనీస వేతనం నిర్ణయాన్ని కేంద్రం దయా దక్షిణాలకు వదిలేశారని ఆరోపించారు. అదేవిధంగా ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా నిర్ణయించారని,కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ సమ్మె హక్కును నిర్వీర్యం చేశారని కోరారు. ఇప్పటికే ఉన్న సంఘాల రద్దు కోసం అనేక షరత్ లు పెట్టారని చట్టాలు అమలు చేయని యజమానులకు శిక్ష తగ్గించాలని కార్మికులు న్యాయం కోసం ప్రశ్నిస్తే అరెస్టు చేసి బి ఎన్ ఎస్ చట్టం కింద నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారనిఆరోపించారు.వీటితోపాటు ప్రభుత్వ సంస్థల ప్రవేటికరణ తదితర అనేక కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాల అమలు చేస్తున్నారని అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంనాయకులు వెంకటేష్ మొగిలి అశోకు ఖాదరు శ్రీను ఉషనయ్య బుచ్చన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం'తో సమస్యల పరిష్కారం

**వనపర్తి జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్**



దేవరకద్ర ప్రతినిధి,మే20(తీన్మార్ న్యూస్) : రైతు సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో రైతు వేదిక నిర్వహించిన ప్రస్తుత ఖరీఫు సీజన్ అవగాహన కార్యక్రమంలో డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు అందించే రైతు నేస్తం కార్యక్రమాన్ని వ్యవసాయంలో విస్తరణా కార్యకలాపాల బలోపేతంతో రైతులకు నూతన సాంకేతికత పరిజ్ఞానంపై అవగాహన కల్పించి పంట ఉత్పత్తి పెంచాలన్నది వ్యవసాయ శాఖ లక్ష్యమని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల ముందస్తు నమోదు ద్వారా విత్తనాలు,ఎరువులు వంటి ఇన్‌పుట్‌ల సమర్ధవంతమైన పంపిణీ సాధ్యమవుతుందని తెలియజేశారు.ఖరీఫులో నేల సారాన్ని మెరుగుపరిచే జీలుగ పంటల సాగుపై తెలియజేశారు.ఆయిల్‌పామ్ పంట మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని దీని వల్లన పంట మార్పిడి సాధ్యమవుతుందని,పరిశ్రమలు అందుబాటులో ఉండటం వల్ల ఆదాయ వృద్ధి జరుగుతుందని తెలియజేశారు.నేల పరీక్ష ద్వారా సరైన పంటల ఎంపిక,ఎరువు వినియోగం మరియు పొలాల సంరక్షణకు అవసరమైన చర్యలపై అవగాహన కల్పించారు.ఆధునిక టెక్నాలజీ ఆధారంగా వ్యవసాయాన్ని మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఎంతో అవసరం ఉందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా తోటల శాఖ అధికారి విజయ్ భాస్కర్,కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ రాజేంద్ర రెడ్డి,సహాయ వ్యవసాయ డైరెక్టర్ దామోదర్ గౌడ్,తోటల శాఖ అధికారి సురేష్,మండల వ్యవసాయ అధికారి గాయత్రి,వ్యవసాయ విస్తరణ అధికారులు రాజని,అనిత, సింధుజా మరియు గ్రామం,మండలనికి చెందిన అనేక మంది రైతులు పాల్గొన్నారు.

# పరిశీలిస్తూ... అప్పటికప్పుడే వాకి టాకీ ద్వారా ఆదేశాలిస్తూ

## సరస్వతి పుష్కరాలలో ఏర్పాట్లును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్






జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 20 (తీన్మార్ న్యూస్): మంగళవారం కాళేశ్వరంలో పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్ ను పరిశీలించారు. భక్తుల రద్దీ బస్సుల ఏర్పాటు వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాత్కాలిక బస్టాండ్ నుండి పుష్కర ఘాట్ వరకు 40 షటిల్ బస్సులను ఉచితంగా నడుపుతున్నామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా బస్సు సర్వీసులను కొనసాగించాలని ఆదేశించారు. బాలింత మహిళలు కోసం ఏర్పాటు చేసిన బ్రెస్ట్ ఫీడింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రయాణికులకు బస్సుల సమయ వివరాలను ఎప్పటికప్పుడు మైకు ద్వారా అనౌన్సు చేయాలని ఆదేశించారు. అనంతరం ఆలయంలో భక్తుల రద్దీని పరిశీలించి భక్తులు క్యూ లైన్ లో ఎక్కువ సమయం వేచి చూడకుండా త్వరగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెండు క్యూ లైన్లలో భక్తులను దర్శనానికి అనుమతించాలని తద్వారా రద్దీ నియంత్రణ జరుగుతుందని తెలిపారు. అనంతరం సరస్వతి పుష్కర ఘాట్ ను పరిశీలించి అక్కడి నుండి హెలిప్యాడ్ జాయ్ రైడ్స్ వద్దకు చేరుకొని జాయ్ రైడ్స్ కు వచ్చే ప్రయాణికులను జాయ్ రైడ్ గురించి అడిగి తెలుసుకున్నారు. హెలిప్యాడ్ జాయ్ రైడ్స్ కు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని ప్రధాన కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్కడి నుండి సరస్వతి ఘాట్ చేరుకొని ఘాట్ వద్ద కొనసాగుతున్న పారిశుధ్య పనులు, మంచినీరు సరఫరా, బట్టలు మార్చుకొను గదులను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై భక్తులను ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పటి కప్పుడు పారిశుధ్య పనులు చేపట్టి పరిశుభ్ర చేయాలని ఆదేశించారు. సింగరేణి రెస్క్యూ సిబ్బంది తో మాట్లాడి వారి సేవలను అడిగి తెలుసుకున్నారు.

అక్కడి నుండి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షణ బోటు ద్వారా గోదావరిలో ప్రయాణం చేసి గోదావరి వరద ప్రవాహం భక్తులకోసం ఏర్పాటు చేసిన బారికేడింగ్, సంగమంలో గజ ఈత గాళ్ళు పహారాను పరిశీలించారు. సరస్వతి ఘాట్ నుండి గోదావరిలో త్రివేణి సంగమం, గోదావరి నది అవతలి ప్రాంతాలను ఏర్పాట్లును పరిశీలించారు. గోదావరి నీటిలో విధులు నిర్వహిస్తున్న గజ ఈత గాళ్ల సేవలను అధినందించారు. భక్తుల సౌకర్యార్థం గోదావరి నది పై భాగంలో సైతం బారికేడింగ్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అనంతరం సరస్వతి ఘాట్ లో భక్తుల సూచనల మేరకు సరస్వతి ఘాట్ దిగువ తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా అంబులెన్స్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, మత్స్యశాఖ అధికారి విజయ్ కుమార్, సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లులో కాకతీయ 22వ మహారాజ్ కమల్ చంద్ర భంజ్ దేవ్ పర్యటన



వరంగల్, మే 20 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్భాస్కర్ తో కలిసి భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది కమల్ చంద్ర భంజ్ దేవ్ కి పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆయన పోచమ్మ మైదాన్ సెంటర్లోని మహారాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాలలు వేసి. నివాళులు అర్పించారు. ఖిలా వరంగల్ కోటలోని స్వయంభు శంభు లింగేశ్వర ఆలయంలోని శివునికి ప్రత్యేక పూజలు చేశారు. చతుర్ముఖ శివలింగానికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం వేయి స్తంభాల ఆలయంలోని రుద్రేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు పాల్గొన్నారు. అనంతరం రెడ్డిపురంలోని టార్చ్ సంస్థ వ్యవస్థాపకులు అరవింద్ ఆర్య ఇంటిని సందర్శించారు.

**మీట్ గ్రీట్ కార్యక్రమ నిర్వహణ.**

నక్కలగుట్ట లోని హరిత కాకతీయ కాన్ఫరెన్స్ హాల్లో ఓరుగల్లు నగర ప్రజలతో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు మహారాజును పలు విషయాలపై వారితో చర్చించారు. సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని కోరారు. ప్రపంచానికి విజ్ఞానాన్ని, సాంప్రదాయాలను, సంస్కృతిని పరిచయం చేసిన మహోన్నత దేశం భారతదేశం అని అన్నారు. ప్రపంచ దేశాలకు భాష లిపి లేనప్పుడే మనం భాష ను, లిపిని ఉపయోగించామని తెలిపారు. ఓరుగల్లులో నిర్మించనున్న విమానాశ్రయానికి రాణి రుద్రమదేవి పేరు పెట్టాలని గతంలోనే ప్రధాని నరేంద్రమోదీని కోరినట్టు తెలిపారు. కాకతీయుల సంపద అయిన కోహినూరు వజ్రాన్ని సైతం బ్రిటన్ నుంచి తెప్పించే ప్రయత్నం చేయాలని ప్రధానిని కోరినట్లు తెలిపారు. భారతదేశ, తెలంగాణ పురాతన కట్టడాలను, వారసత్వ సంపదలను పరిరక్షించి భావితరాలకు అందించాలని కోరానని వివరించారు. వారసత్వ సంపదను, మన సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని అన్నారు. భావితరాలకు మన సంస్కృతిని, సాంప్రదాయాలను, వారసత్వ సంపదను, చారిత్రాత్మక కట్టడాలను, దేశ చరిత్ర గురించి తెలపాల్సిన అవసరం ఉందని అన్నారు. మన ఆచార వ్యవహారాలను మనమే కాపాడుకోవాల్సి ఉంటుందని అన్నారు. బస్తర్ దసరా పండుగను 72 రోజులపాటు నిర్వహిస్తామని అన్నారు.



# అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పట్టివేత



దేవరకద్ర ప్రతినిధి,మే20(తీన్మార్ న్యూస్) : వనపర్తి జిల్లా మదనాపురం మండలం నెల్విడి గ్రామ శివారులోని వడ్డే బాలరాజు కోళ్ల ఫామ్ దగ్గర మండలం కేంద్రనికి చెందిన వడ్డే మహేష్(20) తండ్రి రంగన్న మండలంలోని వివిధ గ్రామాలలో గుర్తు తెలియని రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులను కేజీ 10 రూపాయలు చొప్పున రేషన్ బియ్యం కొనుగోలు చేసి కోళ్ల ఫారం దగ్గర అక్రమంగా నిల్వ చేశాడని తెలిపారు.ఈ నిల్వ చేసిన బియ్యాన్ని అధిక ధరకు రాయచూరు జిల్లా కర్ణాటక రాష్ట్రానికి అమ్ముకోవడానికి ఆటోను ఏర్పాటు చేసుకొని ఉండడంతో పట్టుకున్నామని పోలీసులు తెలిపారు.మదనాపూర్ పోలీస్ వారు 20 క్వింటాళ్లు రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకొని జిల్లా పౌర సరఫల శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా, పరమేశ డిప్యూటీ తాసిల్దార్ జిల్లా పౌరసరఫరాల శాఖ వచ్చి పరీక్షించి ఈ బియ్యం రేషన్ బియ్యం గా నిర్ధారించడంతో చట్టపరమైన చర్య కొరకు దరఖాస్తు పిర్యాదు ఇవ్వడంతో ఎస్ఐ శేఖర్ రెడ్డి కేసు నమోదు చేశామని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు, రవాణా అంశాలపై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**టోల్ ఫ్రీ నెంబర్: 7995050789**



మహబూబాబాద్ జిల్లా, మే 20 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా, కేంద్రాల నిర్వహణ సంబంధిత అంశాలపై రైతుల సౌకర్యార్థం జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ 7995050789 కేటాయించడం జరిగిందని, షిఫ్టుల వారిగా సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్ లో ఉంటారని, రైతులకు, ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన ఈ నెంబర్ లో సంప్రదించాలని, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు ప్రారంభం అయినా రోజు నుండే ఈ కంట్రోల్ రూమ్ పనిచేయడం జరుగుతుందని, సమస్య లు వచ్చిన వెంటనే స్పందించి సంబంధిత కేంద్రాల నిర్వహకులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ పథకంను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, మే 20 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు, జిల్లా కలెక్టర్, మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో (డిఐపిసి) జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ, సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (54) మందికి రూపాయలు 1.75/- కోట్లు, షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 04 మందికి రూపాయలు 14.65/- లక్షలు, మొత్తం 1.89- కోట్ల రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (58) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడి రాయితీ మంజూరు చేయడం జరిగింది. తెలంగాణ ఐ పాస్ ద్వారా (28) యూనిట్లుకి, 30.7 కోట్ల పెట్టుబడితో అనుమతులు పొందాయి, రైస్ మిల్స్ కేసముద్రం, మహబూబాబాద్ మండలాల్లో స్థాపించుటకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. పరిశ్రమల శాఖ ద్వారా రాష్ట్రంలోని యువతకు ప్రైవేట్ ఇండస్ట్రీస్లలో ఉపాధి కల్పించుటకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ను ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం అమలు కోసం జిల్లా స్థాయి కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఈ కమిటీ ద్వారా డిట్ ఆన్లైన్ ప్లాట్ఫారం గురించి యువతలో అవగాహన కల్పించి, ఉద్యోగ అవకాశాల కోసం పోర్టల్ లో నమోదు చేయించాలని,యువత ఈ పథకం ద్వారా ఉపాధి అవకాశాలు పొంది ఆర్థిక అభివృద్ధి పొందాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఎస్ శ్రీమన్నారాయణ రెడ్డి ట్రైబల్ వెల్ఫేర్, దేశీరామ్, ఎస్సి,ఈడి శ్రీనివాస్ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత, పట్టణ ప్రణాళిక అధికారి సాయిరాం, ఫ్యాక్టరీస్ వెంకటరమణ, ఐటిఐ ప్రిన్సిపల్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంకులు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

## బ్యాంకర్లతో జిల్లాస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశం



హనుమకొండ జిల్లా, మే 20 (తీన్మార్ న్యూస్): వివిధ బ్యాంకులు జిల్లాకు సంబంధించిన నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని వివిధ బ్యాంకుల అధికారులు, వివిధ శాఖల అధికారులతో జిల్లాస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లక్ష్యం రూ. 7413 కోట్లు కాగా ఇందులో రూ. 6214 కోట్లు బ్యాంకుల వారీగా వితరణ జరగగా ఇప్పటివరకు చేరుకున్న ఆర్థిక లక్ష్యాలు, వ్యవసాయ, వ్యవసాయేతర, పరిశ్రమలు, ఆర్ సెటి, పీఎంఈజీపీ, ఆర్థిక అక్షరాస్యత, డీఆర్డీఏ, మెప్మా మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ, బ్యాంకులవారీగా అందించిన రుణాలు, ఆర్థిక చేరిక లక్ష్యాల ప్రణాళిక, తదితర అంశాలపై బ్యాంకర్లతో సమీక్షించారు. సమీక్ష సమావేశం అనంతరం జిల్లా సంప్రదింపుల కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ దామెర మండలానికి సంబంధించి బ్యాంకును ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. వార్షిక ఋణ ప్రణాళిక ఆధారంగా బ్యాంకులు నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు పురోభివృద్ధి సాధించడానికి బ్యాంకు లింకేజీ రుణాలను అందించాలన్నారు. జిల్లా ఇన్చార్జి ఆదనపు కలెక్టర్ మేన శ్రీను మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకులు లింకేజీ రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు సహకరించాలని కోరారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, నాభార్డ్ ఏజీఎం చైతన్య రవికుమార్, ఆర్.బి.ఐ.

తానియా, జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, మైనారిటీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఇతర అధికారులతో పాటు జిల్లాలోని వివిధ బ్యాంకులకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల పంచాయతీ కార్యదర్శుల శిక్షణ విజయవంతం





ములుగు జిల్లా, మే 20 (తీన్మార్ న్యూస్): ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం (DARPG), సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో, డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ ఏర్పాటు చేసిన సమాచార హక్కు మరియు గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై కేంద్రం పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, తెలంగాణ భాగస్వామ్యంతో హనుమకొండ ప్రాంతీయ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల కోసం నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది. జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ శిక్షణలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ సభ పాత్ర, ప్రజల భాగస్వామ్యం, సమాచార హక్కు చట్టం, పారదర్శకత, వివిధ శాఖల సమన్వయం, మహిళా మరియు శిశు-స్నేహపూర్వక గ్రామ పంచాయతీలు, మహిళా సాధికారత, బాలల హక్కులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మొదటి రోజు గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకత, సమాచార హక్కు చట్టం, గ్రామ సభ ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, పంచాయతీ కార్యదర్శి పాత్రపై నిపుణులు చర్చించారు. రెండవ రోజు పంచాయతీ కార్యదర్శి ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సమాచార భాగస్వామిగా ఎలా ఉండగలరు, ఉత్తమ విధానాలు, బాలల హక్కులు, సవాళ్లు మరియు వాటి పరిష్కారాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లాకు చెందిన 40 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఓ దేవరాజ్ గారు మరియు ములుగు ఎంపీడీవో రామకృష్ణా గారు MPO ప్రకాశ్, రిటైర్డ్ MPDO మోహన కృష్ణ, ప్రాంతీయ శిక్షణ కేంద్రం హన్మకొండ ప్రతినిధి రవి పాల్గొని సర్టిఫికెట్లు అందజేశారు. ఈ శిక్షణను విజయవంతంగా నిర్వహించినందుకు డాక్టర్ ఎం.సి.ఆర్. మానవ వనరుల అభివృద్ధి సంస్థను జిల్లా యంత్రాంగం అభినందించింది.

# ఈ నెల 31 లోగా జల్ శక్తి అభియాన్ పోర్టల్ లో వివరాలను నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, మే 20 (తీన్మార్ న్యూస్): మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జల్ శక్తి అభియాన్ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ, వ్యవసాయ, ఉద్యాన, ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జల శాఖ, తదితర సంబంధిత శాఖల సమన్వయంతో జల సంరక్షణ, వర్షపు నీటి పెంపుదలకు ఊట చెరువులు, కందకాలు, చెక్ డ్యామ్ పనుల్లో భాగంగా చిన్న, సన్నకారు రైతుల పొలంలో పంట కుంటలు, ఊట కుంటల తవ్వకం, నదీ పరీవాహక ప్రాంతాల్లో చెక్ డ్యాం నిర్మాణం, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్, సాంప్రదాయ నీటి వనరులు, చెరువుల పునరుద్ధరణలో చెరువుల పూడిక తీయడం, కాలువల పూడిక తీయడం, బోర్ వెల్స్, రింగ్ ట్రెంచ్ లు, రిచార్జ్ పిట్ ల నిర్మాణ పనులపై పూర్తి వివరాలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా జల్ శక్తి అభియాన్ పోర్టల్ లో సరైన విధంగా నమోదు చేయాలని సూచించారు. అలాగే ఆయా పనుల చిత్రాలను కూడా స్పష్టంగా ఈ నెల 31లోగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జెడ్పీ సీఈవో మాధురి షా, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీఆర్డీఓ వసంత, డీఏఓ రామారావు నాయక్, డీఈఓ భోజన్న, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, ఏడీఏలు, తదితరులు పాల్గొన్నారు.

# గరిష్ట చిల్లర ధర (ఎంఆర్పీ)కే విత్తనాలు, ఎరువులను విక్రయించాలి

### అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

### స్టాక్ ధరల పట్టిక బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలి

### విత్తనాలు, ఎరువుల దుకాణాల పర్యవేక్షణ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 20 (తీన్మార్ న్యూస్): మంగళవారం, జిల్లాలోని ఘనపూర్ స్టేషన్ నియోజకవర్గంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం - %శ్రీశ్రీ%, అలాగే తిరుమల ఫెర్టిలైజర్స్ దుకాణాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువుల క్రయవిక్రయాలు, రైతుల కొనుగోలు వివరాల రిజిస్టర్లను తనిఖీ చేసి, రోజూవారీ విక్రయాల గురించి ఆరా తీశారు. రైతులకు కొనుగోళ్ల బిల్లులను ఖచ్చితంగా అందించాలన్నారు. అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలను పరిశీలించి, నకిలీ విత్తనాలను అమ్మరాదని, రైతులకు గరిష్ట చిల్లర ధర (%వీ్రా%)కు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. స్టాక్ నిల్వలను పరిశీలించి, యూరియా బస్తాలు, జీలుగు విత్తనాలు, ఇతర ఎరువుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టాక్ నిల్వలకు సంబంధించి ధరల పట్టిక వివరాలను బోర్డుపై తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఏఓ రామారావు నాయక్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏఓ చంద్రన్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార కేసుల విషయంపై సమీక్షా



వరంగల్ జిల్లా, మే 20 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెస్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి , ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి భాగ్య లక్ష్మి మరియు ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మీటింగ్ సభ్యులు, సంబందిత అధికారులు పాల్గొని జిల్లాలో జరుగుతున్నా ఎస్సీ ఎస్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు అత్యాచార కేసుల విషయంలో పరిహారం చెల్లింపు ఇతర సమస్యలపై సమీక్షించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పునరావృ తమవుతున్న సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, అట్టి విషయాలలో చొరవ తీసుకొని తగు న్యాయం చేయుటకు పోలీస్ శాఖ రెవెన్యూ, సంబంధిత శాఖలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నష్ట పరిహారం విషయానికొస్తే ప్రభుత్వం నుంచి రావలసిన పెండిగ్ నిదుల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపించామని, నిధులు మంజూరు అయిన వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నష్ట పరిహారాన్ని చెల్లించగలమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనంతరం రాజీవ్ యువకిరణాలు అనే పథకంలో న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. మహంకాళి యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు మరియు హాస్టల్స్ మెరుగుపరిచే విధంగా పర్యవేక్షణ ఉండాలని, సివిల్స్ రైట్ డే రోజు న అన్ని శాఖల మండల అధికారులు పాల్గొనేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా పాలకుర్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీలో రాజకీయం ప్రమేయం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. భూక్య హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ తమరి ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించుటలో ప్రభుత్వ స్కూలు మెరుగుపడ్డాయని అందుకు జిల్లా కలెక్టర్ గారికి అభినందనలు తెలిపారు. నామిండ్ల చిన్న స్వామి మాట్లాడుతూ ఎన్నిమాముల మార్కెట్ పరిధిలో మిర్చి యార్డ్ నుం వెస్టజీ అంతయు కాల్చడం వలన చుట్టూ ఉన్న ప్రాంతాలు పొల్యూషన్ కి లోనై అనారోగ్య బారిన పడుతున్నారని అట్టి విషయంపై చొరవ తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మామునూరు ఏసిపి తిరుపతి, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి, సంబంధిత జిల్లా అధికారులు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# ప్రతి స్కూల్ బస్సుకు ఫిట్నెస్ తప్పనిసరి

### వెంకటరమణ జిల్లా రవాణా అధికారి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 20 (తీన్మార్ న్యూస్): మంగళవారం నాడు జిల్లా రవాణా కార్యాలయంలో వివిధ స్కూల్ బస్సుల డ్రైవర్లకు బస్సు ఫిట్నెస్, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ వాహనం నడిపే ముందు ఫిట్నెస్ చెక్ చేసిన తర్వాతనే పిల్లలను బస్సులలో ఆహ్వానించాలని, ప్రతి వాహనానికి అటెండెంట్ ఉండాలని, ప్రతి నెల డ్రైవరు తమ ఆరోగ్యం చెక్ అప్ చేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, చట్ట ప్రకారం నడుచుకోవాలని, స్కూల్ యాజమాన్యాలు, డ్రైవర్లు బాధ్యతగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా స్కూల్ బస్సు పాటించవలసిన నియమాల గురించి కరపత్రాలు విడుదల చేశారు.

# సరస్వతి పుష్కరాలలో పనిచేస్తున్న వ్యక్తి ఎండ దెబ్బతో మృతి



కాటారం, మే 20 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి కాటారం మండలానికి చెందిన వ్యక్తి కాలేశ్వరంలో పరిశుద్ధ పని చేస్తూ గత నాలుగు రోజులుగా సర్వసర పుష్కరాలకు గంగారం గ్రామం నుంచి మంతెన శ్రీనివాస్ అనే వ్యక్తి కాలేశ్వర పుష్కరాలకి పంచాయతీ సిబ్బందిగా పని నిమిత్తం కాళేశ్వరం పుష్కరాల సందర్భంగా డ్యూటీలో ఉండగా వడదెబ్బ కొట్టి అక్కడికక్కడే రక్తం కక్కడంతో ఆస్పత్రికి తరలించడం జరిగింది ఇంటికి వచ్చి నిన్న రాత్రి 3 గంటల సమయంలో మరణించడం జరిగింది. వారిది చాలా నిరుపేద కుటుంబం మరియు ఇద్దరు ఆడపిల్లలు ఒక అబ్బాయి ముగ్గురు పిల్లలు చాలా చిన్నవారు అందువల్ల కాళేశ్వరం పుష్కరాలు చేపట్టిన పనులు చేస్తుండగానే ఈ వ్యక్తి మృతి చెందడం జరిగింది. అందుకుగాను మంతెన శ్రీనివాస్ అనే వ్యక్తి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు తెలియజేస్తున్నారు.

# భద్రకాళీని దర్శించుకున్న కాకతీయుల వంశస్థులు రాజా కమల్



వరంగల్, మే 20( తీన్మార్ న్యూస్): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఈ రోజు ఉదయం కాకతీయ వంశస్థులు రాజా కమల్ చంద్ర భాంజీదేవ్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఆలయానికి విచ్చేసిన రాజా కమల్చంద్ర భాంజీదేవ్కు ఆలయ ఈఓ, సహాయ కమీషనర్ శేషభారతి, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ దాస్యం వినయభాస్కర్ తదితరులున్నారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# దిగ్విజయంగా ప్రారంభమైన FLN 5రోజుల శిక్షణా కార్యక్రమం

కాటారం, మే 20 (తీన్మార్ న్యూస్): వేసవి సెలవుల్లో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన %ఖీూచీ% ప్రాథమికస్థాయి శిక్షణా కార్యక్రమం కాటారం మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో %వీజూ% శ్రీదేవి అధ్యక్షతన, రిసోర్స్ పర్సన్ ల పర్యవేక్షణలో అట్టహాసంగా ప్రారంభమైంది. సమావేశాన్ని ఉద్దేశించి %వీజూ% మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా బోదనల్లో మార్పులు చేసుకుంటూ, నాణ్యమైన విద్యను అందించడానికి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిద సబ్జెక్ట్ ల %వీ్రా% లు, కాటారం మండల ప్రాథమికస్థాయి ఉపాధ్యాయులు, %వీ=జ% సిబ్బందిపాల్గొన్నారు



# వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

## ప్రతిపాదిత మూడు అంశాలపైనే విచారణ

## సుప్రీంను కోరిన కేంద్ర ప్రభుత్వం



**న్యూఢిల్లీ,మే 20 :** వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తే.. దాన్ని మూడు అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. వక్ఫ్ చట్టంపై దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున వాదనలు వినిపిస్తూ.. గత బెంచ్ లాగానే విచారణను పరిమితం చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనానికి తెలిపారు. కోర్టు మూడు అంశాలను గుర్తించిందని తుషార్ మెహతా తెలిపారు. ఆ మూడు అంశాలపై సమాధానం ఇచ్చామని.. తాజాగా పిటిషనర్లు లిఖితపూర్వక సమర్పణల్లో అనేక ఇతర అంశాలను లేవనెత్తుతున్నారన్నారు. తాము మూడు అంశాలపై అఫిడవిట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలనేది కేంద్రం తరపున విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ వాదనను పిటిషనర్లు వ్యతిరేకించారు. పిటిషనర్ల తరపున హాజరైన న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి సొలిసిటర్ జనరల్ వాదనను వ్యతిరేకించారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బై-యూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిపై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా.. మూడు అంశాల విషయానికి వస్తే.. వక్ఫ్ బై యూజర్ లేదంటే.. వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం కాగా.. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా.. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంత కన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరఫు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా, మంగళవారంనాడు విచార సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధాం దాఖలు చేశామన్నారు. అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వచ్చో పరిశీలిస్తామని గత సీజేఐ సంజీవ్ ఖన్నా చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు. వక్ఫ్ భూములను లాక్కోవడానికే చట్టం తెచ్చారని సిబాల్ వాదించారు. ఎలాంటి ప్రక్రియ లేకుండా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశమన్నారు.

# హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం

**హైదరాబాద్,మే 20 :** నగరంలో మరో అగ్నిప్రమాదం జరిగింది. నగరంలోని ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఓ భవనం రెండో అంతస్తులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగసిపడుతుండటంతో దట్టంగా పొగ కమ్ముకుంది. మంటలు చెలరేగడంతో భవనంలోని నివాసితులు వెంటనే కిందకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. కాగా, రెండు రోజుల క్రితం పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఒకే కుటు-ంబంలోని 17మంది ప్రాణాలు కోల్పోయారు.

# క్వారీలో రాళ్లుకూలి ఐదుగురు కూలీల దుర్మరణం

**చెన్నై,మే 20 :** తమిళనాడు లోని శివగంగ జిల్లా మల్లకొట్టాయ్ లోని ఓ ప్రైవేట్ రాళ్ల క్వారీలో మంగళవారం అకస్మాత్తుగా రాళ్లు కూలి ఐదుగురు మృతి చెందారు. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు మురుగనందం, ఆరుముగం, గణేశన్, ఆండిచామి, తమిళనాడుకు చెందిన వారు కాగా, హర్షిత్ ఒడిసాకు చెందిన వాడు. గాయపడిన వారిని మదురై ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతుల కుటు-ంబాలకు రూ. 4 లక్షల వంతున, గాయపడిన వారికి రూ. లక్ష వంతున తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. శిథిలాల్లో ఇరుక్కున్న మృతదేహాలను పోలీసులు, ఫైర్, సహాయ బృందాలు బయటకు తీశారు.

# వికారాబాద్ ప్రమాదపై సిఎం దిగ్భ్రాంతి

**హైదరాబాద్,మే 20 :** వికారాబాద్ జిల్లా రంగాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స, తక్షణ సహాయక చర్యలను అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. మృతుల కుటు-ంబాలకు ఆయన సానుభూతి తెలియజేశారు. కాగా, వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం రంగాపూర్ సమీపంలో ఇవాళ (మంగళవారం) తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారిలో నలుగురు మృతి చెందగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుకు ఊరట

## షరతులతో కూడిన బెయిల్ మంజూరు



**బెంగళూరు,మే 20 :** గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుతోపాటు- తరుణ్ రాజ్ కొండూరుకు బెంగళూరు కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టు ఇద్దరికీ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. 2 లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్, ఇద్దరి పూచీకత్తుతో బెయిల్ ఇచ్చింది. అధికారులు పిలిచిన సమయంలో తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. సాక్షాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించ వద్దని, దర్యాప్తు అధికారులకు సహకరించాలని, కోర్టు నుంచి ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్ల కూడదని , భవిష్యత్తులో ఇదే తరహాలో నేరాల్లో పాల్గొనవద్దని కోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే బెయిల్ రద్దవుతుందని హెచ్చరించింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇం-టె-లిజెన్స్ 60 రోజుల్లోగా ఛార్జిషీట్‌ను దాఖలు చేయలేకపోయారు. ఈ నేపథ్యంలో వీరు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు. బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు , షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కన్నడ నటి అయిన రన్యారావును మార్చి 3న డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇం-టె-లిజెన్స్ అధికారులు అరెస్టు చేశారు. విమానాశ్రయంలో ఆమెను అదుపు లోకి తీసుకుని రూ. 12.56 కోట్ల విలువైన 14.2 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇదే కేసులో తరుణ్‌రాజ్, సాహిల్ సకారియా జైన్‌లను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ ముగ్గురు బెంగళూరు లోని పరప్పన అగ్రహార కేంద్ర జైలులో ఉన్నారు. ఇదిలా ఉండగా, కేంద్రం ముగ్గురిపై ఏప్రిల్ 22న కొఫిపోసా చట్టాన్ని ప్రయోగించింది. బెయిల్ లేకుండా దాదాపు సంవత్సరం పాటు- నిందితులను నిర్బంధించడానికి ఈ చట్టం వీలు కల్పిస్తుంది. ఇటీ-వల రన్యా తల్లి చట్టం కింద ఆమెను నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై అభ్యంతరాలు దాఖలు చేయాలని కేంద్రాన్ని కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణ జూన్ 3 వ తేదీకి వాయిదా పడింది.

# ఏపీ ఐసెట్ 2025 ఫలితాలు విడుదల

**విశాఖపట్టణం,మే 20 :** ఏపీ ఐసెట్ 2025 ఫలితాలు విడుదల అయ్యాయి. ఐసెట్ ఫలితాలు ఏయూ వీసీ ప్రొ.రాజశేఖర్ విడుదల చేశారు. ఏపీ ఐసెట్‌లో 95.86 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించారు. విశాఖకు చెందిన మనోజ్ మేకా ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. సందీప్ రెడ్డి, కృష్ణ సాయిలకు వరుసగా ద్వితీయ, తృతీయ ర్యాంకులు దక్కాయి. ఫలితాలను వెబ్ సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. అలానే వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009లో ఫలితాలు పొందవచ్చు. ఐసెట్ 2025లో అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. 'ఏపీ ఐసెట్ 2025లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు. ఫలితాలు వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009లో అందుబాటు-లో ఉన్నాయి. 34,131 మంది విద్యార్థులలో 32,719 మంది విద్యార్థులు అర్హత సాధించారు (95.86శాతం )మీ ఉజ్వల విద్యా భవిష్యత్తుకు నా శుభాకాంక్షలు' అని నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

# ఆపరేషన్ సిందూర్ చిన్ని యుద్ధం మాత్రమే

## పహల్గామ్ పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయారు

## కేంద్రాన్ని ఆడిపోసుకున్న మల్లికార్జున ఖర్గే

## ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేత



**న్యూఢిల్లీ,మే20 :** జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకుల ప్రాణాలు రక్షించడంతో కేంద్రం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ చిన్న యుద్ధం అని అభివర్ణించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందే ప్రధాని నరేంద్రమోడీకి సమాచారం ఉందని ఆరోపించారు. ఆ తర్వాతే ఆయన తన పర్యటనను రద్దు చేసుకున్నారని ఖర్గే మరోసారి అన్నారు. దాడి జరిగే అవకాశం ఉందని ప్రజలకు ముందే ఎందుకు తెలియజేయలేదు అని ప్రశ్నించారు. కర్ణాటకలో జరిగిన సమ-ర్పణే సంకల్ప ర్యాలీలో పాల్గొన్న ఖర్గే మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఏప్రిల్ 17న కాశ్మీర్‌లో పర్యటించి ఉండాల్సింది, కానీ నిఘా వర్గాల సమాచారం మేరకు రద్దు చేసుకున్నారని, దీని గురించి మీకు ముందే తెలుసా..? అని ప్రధానిని ప్రశ్నించారు. దీని గురించి ఎందుకు ప్రజలకు సమాచారం ఇవ్వలేదు, ముందే హెచ్చరించి ఉంటే 26 మంది ప్రాణాలను కాపాడగలిగే వాళ్లం అని అన్నారు. ఇప్పుడు అక్కడక్కడ చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. పాకిస్తాన్ చైనా మద్దతుతో భారతదేశాన్ని తక్కువ అంచనా వేస్తోందని అన్నారు. 26మంది పౌరులు మరణించగా, ప్రధాని మోదీ బీహార్‌లో ర్యాలీ నిర్వహించడంలో బిజీగా ఉన్నారు. రెండు అఖిలపక్ష సమావేశాలు జరిగాయి, ప్రధానమంత్రి కూడా హాజరు కాలేదు. మేము ఆ సమావేశాలకు దూరంగా ఉంటే, మమ్మల్ని దేశద్రోహులుగా పిలుస్తారు. కానీ మోదీ వాటిని సమావేశాలకు రాకుంటే, దానిని దేశభక్తిగా ముద్ర వేస్తారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు ఎందుకని ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా తీవ్రంగా స్పందించారు. దేశాన్ని, సాయుధ దళాల ధైర్యాన్ని మోసం చేయడమే అని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్ ఒక చిన్న యుద్ధం అని ఖర్గే జీ చెబుతున్నారు. మన సాయుధ దళాలు పాకిస్తాన్‌లోకి ప్రవేశించి

అక్కడ తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశాయని, 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రాహుల్ గాంధీ, ఖర్గే జీ అర్థం చేసుకోలేకపోతున్నారా? పాకిస్తాన్ 11 వైమానిక స్థావరాలు ధ్వంసం అయ్యాయి, నేడు పాకిస్తాన్ బాధతో ఏడుస్తోందని అన్నారు.

# విదేశాంగ విధానంపై ప్రపంచ దేశాలకు వివరణ

## బృందంలో తనను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు

## ప్రధాని మోడీకి కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ లేఖ



**న్యూఢిల్లీ,మే 20 :** ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత విదేశాంగ విధానాన్ని ప్రపంచ దేశాలకు వివరించేందుకు తనను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ లేఖ రాశారు. భారత్‌కు ప్రాతినిధ్యం వహించే బాధ్యతను తనపై విశ్వాసంతో అప్పగించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తన తార్కిక, భాషా పటిమకు అనుగుణంగా ప్రధాని మోదీ ఎంపిక ఉందని వ్యాఖ్యానించారు. విమర్శకులను తికమక పెట్టేలా ఉన్న ప్రధాని నిర్ణయం అత్యున్నత పాలనా ప్రమాణాలకు అనుగుణంగా ఉందనీ కితాబునిచ్చారు.దేశాన్ని బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల వారిని కలుపుకుని వెళ్లాలన్న కృతనిశ్చయం ప్రధాని నిర్ణయంలో ప్రతిఫలిస్తోందని వ్యాఖ్యానించారు. సంక్లిష్ట ఆంగ్ల భాషలో లేఖ రాసిన శశి థరూర్.. ప్రస్తుత పరిస్థితులను ప్రతిఫలించేలా పదజాలాన్ని ఎంచుకున్నట్టు- వివరించారు. మిలిటరీ చర్యల తర్వాత భారత్ వ్యూహాత్మక అవసరాలను ప్రపంచ వేదికలపై వివరించేందుకు తనను, ఇతర ఎంపీలను మోదీ ఎంపిక చేశారని అన్నారు. స్వతంత్ర అభిప్రాయాలున్న వ్యక్తులకు ప్రాధాన్యం ఉంటుందన్న రాజకీయ సంకేతం కూడా ఇందులో ఇమిడి ఉందని తెలిపారు. దౌత్యపరంగానూ ఇది తగిన చర్యని అభిప్రాయపడ్డారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చర్యకు అదే స్థాయిలో సంక్లిష్ట భాషతో జవాబిచ్చానని శశిథరూర్ అన్నారు. భారత్ ఉద్దేశాలు, ఆందోళనను ప్రపంచ దేశాలు అర్థం చేసుకునేలా తన దౌత్య పరిజ్ఞానం, భాషా నైపుణ్యాలతో వెల్లడిస్తానని అన్నారు. వివిధ దేశాల వారికి చేరేలా భారత వాణిని తగిన రీతుల్లో వినిపిస్తానని మాటిచ్చారు. ఈ మిషన్ ఫలితం ఎలా ఉన్నప్పటికీ భారతదేశ ప్రయోజనాల కోసం కట్టు-బడి ఉంటానని తెలిపారు. ఆంగ్ల భాషపై ఇంగ్లీష్ సాహిత్యవేత్తలతో సమానమైన పట్టున్న ఎంపీ శశి థరూర్ రాసిన ఈ లేఖ ప్రస్తుతం నెట్టింట పెద్ద చర్చకే దారి తీసింది. లేఖలోని పదజాలం, భావాల లోతు, అందులోని నిగూఢార్థాలను మెదడుకు ఎక్కించుకునేందుకు జనాలు విశ్వప్రయత్నం చేస్తున్నారు. తాము డిక్షనరీలు ముందేసుకుని కూర్చొని లేఖను చదువుతున్నామని కొందరు సెటైర్లు సైతం పేల్చారు.

# పెంచిన మెట్రో ఛార్జీల్లో స్వల్పంగా తగ్గింపు



**హైదరాబాద్,మే 20 :** నగర వాసులకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల మెట్రో చార్జీలను భారీగా పెంచిన యాజమాన్యం కాస్తా దిగొచ్చింది. తాజాగా మెట్రో రైలు సంస్థ టికెట్ ధరలను సవరించింది. మంగళవారం మెట్రో చార్జీలను తగ్గిస్తున్నట్లు- ప్రకటించింది. పెంచిన ధరలపై 10 శాతం చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన టికెట్ ధరలను మే 24వ తేదీ నుండి అమలులోకి తీసుకురానున్నట్టు- వెల్లడించింది. కాగా, ఇటీ-వల కనిష్టంగా ఉన్న రూ.10 టికెట్ ధరను 12 రూపాయలకు పెంచింది. గరిష్టంగా ఉన్న 60 రూపాయల టికెట్ ధరను 75 రూపాయలకు పెంచిన సంగతి తెలిసిందే.




# ట్రంప్ తీరుతో ఆర్థికరంగంపై ప్రభావం!

దేశీయంగా వృద్ధి తగ్గడం మారకంపై తీవ్రంగా పడుతోంది. అయమెనికా దూకుడు విధానాలు, భారత్ లక్ష్యంగా విపరీతంగా టారిఫ్‌లు విధించడంతో అంతర్‌ఆజతీయంగా భారత్ మార్కెట్లు కూడా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. మనెగుమతలుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా తీరు భారత్కు పరీక్షా మారింది. చైనా ఎదురుదాడితో కొంత మేరకు దిగి వచ్చిన ట్రంప్ భారత్ విషయంలో మంకుపట్టుతో ఉన్నారు. మరీ ముఖ్యంగా ఇటీవలి పాక్‌తో కాల్పుల తరవాత ట్రంప్ తీరులో మార్పు మరీ విపరీతంగా ఉంది. రోణ రంగంలో భారత్ ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. భారత్‌ను ఇరుకున పెట్టే చర్యలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. భారత్‌తో సంబంధాలు, వాణిజ్యం విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలను కలిగిస్తున్నది. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయినప్పటి నుంచి పలు వ్యతిరేక నిర్ణయాలు ప్రకటిస్తున్నారు. ట్రేడ్ టారిఫ్‌లు, ఇటీవల భారత్–పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులలో ఆయన వ్యవహరించిన తీరు, కాశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వంపై ప్రతిపాదన తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. విదేశీ గడ్డపై మాట్లాడుతూ భారత్‌లో యాపిల్ కంపెనీ కార్యకలాపాలపై అసంతృప్తి వెళ్లగక్కిన తీరు కూడా ఆందోళనను, అనుమానాలను రేకెత్తించింది. ఈ క్రమంలో రోజురోజుకు రూపాయి విలువ పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మన ఆర్థిక వ్యవస్థ బలంగా లేదనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు. గత కొన్ని మాసాలుగా రూపాయి పతనం వల్ల దిగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అలాగే విదేశీ మారక నిల్వలపై కూడా ప్రభావం పడుతోంది. రూపాయిని నిలబెట్టే చర్యలేవీ ప్రభుత్వం తీసుకోవడం లేదు. దీంతో ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరిగి, పేదలకు శరాఘాతంగా పరిణమిస్తోంది. డాలర్‌కు రూ. 85.50 మధ్య మారకపు రేటు కొనసాగుతోంది. తాజాగా 86కు చేరువలో ఉంది. రిజర్వ్‌బ్యాంక్ దగ్గర ఉన్న విదేశీ మారక నిల్వలను మార్కెట్ లోకి అదనంగా విడుదల చేసినప్పటికీ, రూపాయి విలువ పతనం ఆగడంలేదు. ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. అలాగే జిఎస్టీ పోటుతో దేశీయంగా ధరలు విపరీతంగా పెరుగుతూ పోతున్నాయి. దీనిని తగ్గించాలన్న డిమాండ్‌ను పట్టించు కోవడం లేదు. ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచే చర్యలేవీ చేయడం లేదు. రూపాయి విలువ డాలర్÷–తో పోల్చుకున్నప్పుడు అతి తక్కువకు పడిపోయింది. విదేశీ మారకద్రవ్యాన్ని వివిధ కరెన్సీలలో దాచుకుంటారు. ఆ విధంగా కొంత యూరోల రూపంలో దాచినది ఉంది. యూరో విలువ కూడా డాలర్ తో పోల్చినప్పుడు తగ్గింది. ఆ విధంగా కూడా మన విదేశీ కరెన్సీ నిల్వల విలువ డాలర్‌తో పోల్చి నప్పుడు తగ్గింది. రూపాయి విలువ పడిపోకుండా నిలబెట్టడానికి ఆర్‌బిఐ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయినా కూడా రూపాయి విలువ పడిపోతోంది. రూపాయి విలువ పడిపోవడం అనేది సామాన్యులకు భారంగా మారింది. దేశీయంగా కఠినచర్యలు తీసుకుంటే ఈ దుస్థితిరాదు. రూపాయి విలువ పడిపోవడం కారణంగా పెట్రో దిగుమతులకు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. దాని వలన పెట్రోలు డీజిల, వంటగ్యాస్ ధరలు మరింత పెరుగుతున్నాయి. అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. ఈ ద్రవ్యోల్బణం విదేశీ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోడానికి దారి తీస్తుంది. ఆ విధంగా ద్రవ్యోల్బణం కారణంగా రూపాయి విలువ పతనం అన్న చక్ర భ్రమణం సాగుతోంది. రూపాయి విలువ పడిపోవడం కారణంగా మన దిగుమతులు మరింత ప్రియం అవుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడమనే ప్రహసనం చివరికు ప్రజల కొనుగోలు శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విదేశీ విద్య మరింత భారం అవుతోంది. విదేశీ ప్రయాణాలు కూడా భారంగా మారుతున్నాయి. మొత్తంగా రూపాయి విలువ పడిపోవడం అనేది ప్రజల మీద మరింత పెద్ద దాడిగా పరిణమిస్తుంది. ఒకవేళ ఏదైనా తాత్కాలిక పరిణామం కారణంగా రూపాయి విలువ పడిపోతే, తిరిగి కొద్దికాలంలోనే మళ్ళీ కోలుకుని పెరిగే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుతం రూపాయి విలువ పతనానికి కారణాలు వ్యవస్థీకృతమైనవిగా భావించాలి. విదేశీ చెల్లింపుల లోటు పెరిగిపోడానికి కారణం విదేశీ వ్యాపారంలో ఎగుమతులకన్నా దిగుమతుల విలువ ఎక్కువగా ఉండడం అని గుర్తించాలి. మన ఎగుమతులు పెరుగుతున్న వేగంతో పోల్చినప్పుడు దిగుమ మరోవైపు దిగుతులు ఇంకా వేగంగా పెరిగి పోతున్నాయి. అయితే దీనిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం తప్ప రూపాయి బలోపేతనాకి తీసుకుంటున్న చర్యలు కానరావడం లేదు. గత ఆర్థిక సంవత్సరం 2024–25 జనవరి– మార్చి త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి 6.9 శాతంగా నమోదు కావొచ్చని ఇక్రా అంచనా వేసింది. 2024–25 మొత్తం మీద వృద్ధి 6.3 శాతంగా ఉండనుందని పేర్కొంది. ఫిబ్రవరిలో జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌ఓ) అంచనా వేసిన 6.5 శాతం కంటే ఇది తక్కువ. జూన్, సెప్టెంబరు, డిసెంబరు త్రైమాసికాల్లో వృద్ధి వరుసగా 6.5 శాతం, 5.6 శాతం, 6.2 శాతంగా నమోదైంది. 2024–25లో ఎన్‌ఎస్‌ఓ వృద్ధి అంచనా 6.5 శాతాన్ని అందుకోవాలంటే, నాలుగో త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధిని సాధించాల్సి ఉంది. మే 30న 2024–25 నాలుగో త్రైమాసికంతో పాటు– పూర్తి ఆర్థిక సంవత్సరానికి జీడీపీ గణాంకాలను ఎన్‌ఎస్‌ఓ ప్రకటించనుంది. గత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల్లో వృద్ధి గణాంకాల్లో సవరింపులు ఉంటే తప్పా, వృద్ధి 6.3 శాతానికి పడిపోనుంది. 2023–24లో జీడీపీ వృద్ధి 9.2 శాతంగా నమోదైంది. నాలుగో త్రైమాసికంలో ప్రైవేట్ వినియోగం, పెట్టు–బడుల ధోరణులు సరిగ్గా లేవని, టారిఫ్ సంబంధిత అనిశ్చితులు ఇందుకు తోడయ్యాయని ఆర్థికవేత్తలు తెలిపారు.

# భారత మామిడి ఎగుమతులపై ఆంక్షలు

**డాక్యుమెంటేషన్ లోపాలతో తిరస్కరణ**

**భారీగా నష్టపోనున్న ఎగుమతిదారులు**




**న్యూఢిల్లీ,మే 20 :** భారత మామిడి ఎగుమతులపై అమెరికా వ్యవహరిస్తున్న తీరు కారణంగా భారీగా నష్టాలు కలుగబోతున్నాయి. అమెరికాలోని లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా వివిధ విమానాశ్రయాలకు భారత్ నుంచి 15 కంటైనర్లలో మామిడి షిప్‌మెంట్లు వెళ్లాయి. డాక్యుమెంటేషన్ లోపాల పేరుతో అమెరికా అధికారులు ఎగుమతైన ఆ మామిడి పండ్లను తిరస్కరించారు. అమెరికా నిర్ణయం మామిడిపండ్ల ఎగుమతిదారులను తీవ్ర షాక్‌కు గురి చేసింది. ఆ మామిడిపండ్లను తిరిగి భారత్‌కు తీసుకొచ్చినా అది తీవ్ర ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పాడైపోయే అవకాశం ఎక్కువే. దీంతో ఎటూ పాలుపోని పరిస్థితిలో ఉన్న చాలా మంది ఎగుమతిదారులు మామిడి సరకును అమెరికాలోనే పడేయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచంలోనే మామిడి ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉన్నది. అమెరికా.. భారత్‌కు ప్రధాన దిగుమతిదారుగా ఉన్నది. ఇంత పెద్ద మొత్తంలో భారత్ నుంచి ఎగుమతి అయిన మామిడిపండ్లను సరైన డాక్యుమెంటేషన్ లేదనే కారణంతో అమెరికా తిరస్కరించటం చర్చనీయాంశంగా మారింది. అమెరికా చర్యతో ఐదు లక్షల డాలర్ల అంటే రూ. 4.27 కోట్ల నష్టాన్ని ఎగుమతి దారులు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి ఈనెల 8, 9 తేదీలలో.. అమెరికాకు ఎగుమతి అయ్యే ఈ మామిడి పండ్లు ముంబయిలో ఇర్రేడియేషన్ పక్రియకు వెళ్లాయి. అమెరికాకు ఎగుమతి కావాలంటే ఈ పక్రియ తప్పనిసరి. మామిడిలో తెగుళ్లు తొలగించటానికి, అవి ఎక్కువ కాలం ఉండటానికి పండ్లను నియంత్రిత ఇర్రేడియేషన్‌కు పంపుతారు. ఈ పక్రియ జరిగినప్పటికీ.. అక్కడి అమెరికా అధికారులు మాత్రం డాక్యుమెంటేషన్‌లో పొరపాట్లను కారణంగా చూపెడుతూ ఎగుమతిని తిరస్కరించారు. ముఖ్యంగా, పీపీక్యూ 203 ఫారంలో తప్పులు దొర్లాయని చెప్పారు. పీపీక్యూ 203 ఫారం సరిగ్గా జారీ చేయని కారణంగా సరకును తిరస్కరించినట్టు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ తెలిపింది. సరకును వెనక్కి పంపటమో, ధ్వంసం చేయటమో చేయాలని చెప్పింది. వెనక్కి పంపేందుకు అయ్యే ఖర్చును అమెరికా ప్రభుత్వం భరించదని అమెరికా వ్యవసాయ విభాగం స్పష్టం చేసినట్టు వ్యాపారులు తెలిపారు. ముంబయిలోని ఇర్రేడియేషన్ కేంద్రంలో యుఎస్‌డిఎ ప్రతినిధి పర్యవేక్షణలో ఈ పక్రియ జరుగుతుందని వారు అన్నారు. అమెరికాకు మామిడి పండ్ల ఎగుమతికి అవసరమైన పిపిక్యూ203 ఫారమ్‌ను ఆ ప్రతినిధే ధ్రువీకరించాలి. ఇర్రేడియేషన్ కేంద్రంలో జరిగిన పొరపాట్లకు మేము నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఎగుమతిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇర్రేడియేషన్‌కు సంబంధించిన నిబంధనలు పాటించలేదని అమెరికా అధికారులు చెప్తున్నదానిలో వాస్తవం లేదని ఒక వ్యాపారి తెలిపాడు. పక్రియ పూర్తయ్యాకే పిపిక్యూ203 ఫారమ్ ఇచ్చారనీ, యూఎస్‌డీఏ అధికారి జారీ చేసిన ఆ ఫారమ్ లేకుండా ముంబయి ఎయిర్‌పోర్టులో మామిడి పండ్లను విమానంలోకి ఎక్కించటానికి కూడా అనుమతించరని వివరించాడు.

# దిద్దుబాటు చర్యలల్లో బీజింగ్

**ఖర్చులు తగ్గించుకోవాలని నేతలకు సూచన**




**బీజింగ్,మే20 :** అమెరికాతో టారిఫ్ యుద్ధం తరవాత పరిస్థితుల్లో కొంత ప్రతికూల వాతావరణం ఏర్పడడంతో చైనా దిద్దుబాటు చర్యలకు దిగింది. దేశీయంగా ఖర్చులను తగ్గించుకునే పనిల పడింది. ఈ క్రమంలో మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు చైనా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులోభాగంగా ప్రభుత్వంలోని అధికారులు ఖర్చులు తగ్గించుకోవాలని చైనా ప్రభుత్వం ఆదేశించింది. ప్రయాణాలు, మద్యం, సిగరెట్ ఖర్చులు తగ్గించుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని పేర్కొంది. ఈమేరకు అక్కడి అధికారిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో అధ్యక్షుడు జిన్‌పింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు– తెలుస్తోంది. అందులోభాగంగా అక్కడి ప్రభుత్వ అధికారులతో పాటు–, అధికార పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం ప్రయాణాలు, మద్యం, సిగరెట్, ఆహారం, కార్యాలయాల అద్దెలు వంటివి తగ్గించుకునేలా ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వ వనరులను ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరింది. దుబారాను తగ్గించాలని పేర్కొంది. ఈ దుబారా ఖర్చులు చేయడాన్ని సిగ్గుచేటు చర్యగా ప్రభుత్వం అభివర్ణించింది. ఇటీవల కాలంలో స్థిరాస్తి విక్రయాలకు సంబంధించిన ఆదాయం విషయంలో చైనా నష్టాలను చూస్తోంది. అంతేకాక స్థానిక ప్రభుత్వాలపై అప్పుల భారం కూడా పెరిగిపోయింది. ఈ క్రమంలో అధికారులు చేసే ఖర్చులతో ఒత్తిడి పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. స్థానిక ప్రభుత్వాల ఆర్థికవృద్ధిని మెరుగుపరచాలని నిర్ణయించుకుంది. అందులోభాగంగా అక్కడి అధికారులను ఖర్చులు తగ్గించుకోవాలని ఆదేశించింది.

# ఊరటనిచ్చే శాంతివచనం కావాలి!

**( ఆధ్యాత్మిక చింతన )**

**తిరుమల,మే 20 :** బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ద్రమైన్ర సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించినవారికి– ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి. సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసినవాడు శాంతి పొందుతాడు' అని శ్రీకృష్ణ ఉవాచ. ' ఎందుకంటే ఈ భూమండలం మీదున్న ప్రాణకోటితోనే మన జీవనం పెనవేసుకుని ఉంది. అలాగా తోటివారిని గౌరవిస్తూ వారితో కలసిమెలసి బతకడం నేర్చుకోవాలి. నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది– అహం తప్ప! సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే– మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష! శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించినవారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారినపడ్డారు. కృష్ణభక్తులకు నమ్మకమే శ్రీరామరక్ష అయింది. విశ్వాసాన్ని మనిషి ఇతరుల నుంచి సాధించుకోగలగాలి.

# తిరుమలలో డ్రోన్ టెక్నాలజీ వినియోగం

**42 అతిథి గృహాల పేర్లు మార్పునకు నిర్ణయం**

**తిరుమల కొండల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు**

**టిటిడి బోర్డు సమావేశంలో పలు కీలక నిర్ణయాలు**

**తిరుమల,మే 20 :** తిరుమలలో యాంటీ డ్రోన్ టెక్నాలజీ వాడుకోవాలని నిర్ణయించారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వెంకటేశ్వరస్వామి ఆలయం, నారాయ–ణవనం కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట ఆలయాల అభివృద్ధి కోసం సమగ్ర బృహత్ ప్రణాళిక తయారీకి ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయం తీసుకున్నారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశమైన ధర్మకర్తల మండలి పలు కీలక నిర్ణతీసుకుంది. సమావేశం అనంతరం ధర్మకర్త మండలి నిర్ణయాలను ఈవో శ్యామలరావు మీడియాకు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో ఉన్న పచ్చదనాన్ని అటవీశాఖ ద్వారా 68.14 శాతం నుంచి 80శాతానికి పెంచేందుకు నిర్ణయం తీసుకున్నట్టు– తెలిపారు.



అటవీ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు తితిదే రూ. 4 కోట్లు ఇచ్చేందుకు పాలకమండలి ఆమోదం తెలిపిందన్నారు. ఇకపోతే తితిదే ఉప ఆలయాల సమగ్ర అభివృద్ధికి కమిటీ– ఏర్పాటు చేయనున్నారు. తిరుమలలో 42 వీఐపీ అతిథి గృహాలు ఆధ్యాత్మిక పేర్లు మార్చారు. రెండు అతిథిగృహాల పేర్లు మార్చలేదు.. వాటికి తితిదేనే పేర్లు మార్చనుంది. ఆకాశగంగ, పాపవినాశం, కాలికనడక మార్గాల్లో మెరుగౌన సౌకర్యాల కల్పనకు కమిటీకి అప్పగించారు. స్విమ్స్ ఆసుపత్రిలో 597 పోస్టుల భర్తీకి ఆమోదం ఇచ్చింది. ఒంటిమిట్ట ఆలయంలో నిత్య అన్నదానం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలోని బిగ్ క్యాంటీ–న్లు, జనతా క్యాంటీ–న్ల లైసెన్స్ ఫీజు నిర్ణయానికి ఆమోదం. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరొందిన సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. తితిదేలో పనిచేస్తున్న అన్యమతస్తులను బదిలీ చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకునేందుకు ఆమోదం ఇచ్చింది. తుళ్లూరు మండలం అనంతవరంలోని తితిదే ఆలయం అభివృద్ధికి రూ. 10 కోట్లు– కేటాయించేందుకు ఆమోదం ఇచ్చింది. శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్స్ట్ లెవెల్ చిత్ర బృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

# చెన్నైపై రాజస్థాన్ గెలుపు




## రాణించిన వైభవ్, సంజూ..

వైభవ్ సూర్యవంశీ అర్ధసెంచరీతో రాణించడంతో పాటు కెప్టెన్ సంజూ శాంసన్ కీలక ఇన్నింగ్స్ ఆడడంతో రాజస్థాన్ రాయల్స్ ఓ గెలుపు అందుకుంది. చెన్నై సూపర్ కింగ్స్‌పై సాధికారిక విజయం సాధించింది. చెన్నైపై ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఈ రోజు రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడ్డాయి

టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో చెన్నై టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. 12 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయిన చెన్నైను ఓపెనర్ ఆయుష్ మాత్రే (43) ఆదుకున్నాడు. మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మిడిలార్డర్‌లో బ్రేవిస్ (42), శివమ్ దూబే (39) కీలక పరుగులు చేశారు. చివర్లో రాజస్తాన్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ధోనీ (16) పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. దీంతో చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లలో యుద్వీర్ సింగ్, ఆకాశ్ మద్వాల్ మూడేసి వికెట్లు తీశారు.

చెన్నై నిర్దేశించిన 188 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్‌కు ఓపెనర్లు అద్భుత ఆరంభాన్ని అందించారు. యశస్వి జైస్వాల్ (36) మెరుపు వేగంతో పరుగులు చేశాడు. యశస్వి ఔటైన తర్వాత వైభవ్ సూర్యవంశీ (57), కెప్టెన్ సంజూ శాంసన్ (41) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 98 పరుగులు జోడించి విజయానికి బాటలు వేశారు. చివర్లో ధ్రువ్ జురెల్ (31 నాటౌట్) లాంఛనాన్ని పూర్తి చేశాడు. దీంతో రాజస్థాన్ 17.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది.

# నరేంద్ర మోడీ స్టేడియంలో ఫైనల్

## ఐపీఎల్ 2025 ఫైనల్ వేదిక ఖరారు



**అహ్మదాబాద్:** ఐపీఎల్ 2025 లీగ్ స్టేజ్ దాదాపు ముగియవచ్చింది. మూడు జట్లు ప్లే ఆఫ్స్ చేరగా, మరో స్థానం కోసం ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్‌టీ పడుతున్నాయి. ఈ సమయంలో ఐపీఎల్ ఫైనల్ కు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌కు వేదికగా మారింది. జూన్ 3న జరగనున్న ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్‌ను అహ్మదాబాద్ మోదీ మోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు. బీసీసీఐ మంగళవారం సుదీర్ఘంగా సమావేశం అయిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. చండీగఢ్ ముల్లాన్‌పూర్ స్టేడియంలో ఈ ఐపీఎల్ మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్, ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతాయి. ఐపీఎల్ 2025 మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్ మే 29న జరగనుంది. అయితే బెంగళూరులో భారీ వర్షాల కారణంగా వేదికను మార్చారు. మే 29న క్వాలిఫయర్ 1, మే 30న ఎలిమినేటర్ మ్యాచ్‌లకు ముల్లాన్‌పూర్ స్టేడియం వేదికగా మారింది. జూన్ 1న క్వాలిఫయర్ 2, జూన్ 3న జరగనున్న ఫైనల్ మ్యాచ్‌లకు మోదీ స్టేడియం వేదికగా మారింది. ఇటీవల ఐపీఎల్ తిరిగి ప్రారంభించిన తర్వాత మొత్తం 17 మ్యాచ్‌లు జరుగుతాయి. వర్షం కారణంగా మే 23న సన్‌రైజర్స్, ఆర్సీబీల మధ్య బెంగళూరు మ్యాచ్‌ను లక్నోకు మార్చారు. మే 27న ఆర్సీబీ, లక్నో సూపర్ జెయింట్లు జట్లు లక్నో వేదికగా తలపడనున్నాయి. దాంతో SRH మ్యాచ్‌ను లక్నో వేదికకు తరలించారు. మే 8వ తేదీన భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల కారణంగా ధర్మశాలలో మధ్యలోనే నిలిపివేసిన మ్యాచ్‌ను మే 24న నిర్వహించనున్నారు. జైపూర్ వేదికగా పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయని బీసీసీఐ ఇటీవల ప్రకటించింది. దేశంలో వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున, మ్యాచ్ నిర్వహణకు అనుకూల వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఐపీఎల్ వేదికలను ఎంపిక చేస్తోంది. అందువల్ల ఫైనల్ మ్యాచ్ నిర్వహణకు అహ్మదాబాద్ లోని మోదీ స్టేడియాన్ని వేదికగా ఎంపిక చేసినట్లు సమాచారం. దక్షిణాదిన హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలలో ఐపీఎల్ ఫైనల్ నిర్వహించే అవకాశం లేదు. నైరుతి రుతుపవనాలు ఒకట్రెండు రోజుల్లో కేరళను తాకనున్నాయి. అనంతరం నాలుగైదు రోజులలో ఆంధ్రప్రదేశ్‌ను తాకనున్నాయి. ఆపై తెలంగాణలో సైతం రుతుపవనాలు వ్యాపించనున్నాయి.

# చరిత్ర సృష్టించిన యూఏఈ



## తొలి టీ20లో బంగ్లాదేశ్ పై విజయం

మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం బంగ్లాదేశ్ యూఏఈలో పర్యటిస్తోంది. తొలి టీ20లో బంగ్లాదేశ్ 27 పరుగుల తేడాతో గెలిచింది. కానీ రెండో టీ20లో ఆతిథ్య జట్టు యూఏఈ అద్భుతంగా పునరాగమనం చేసి చరిత్ర సృష్టించింది. వారు బంగ్లాదేశ్‌ను 2 వికెట్ల తేడాతో ఓడించి అత్యధిక స్కోరు సాధించారు. బంగ్లాదేశ్‌పై టీ20లో యూఏఈకి ఇది తొలి విజయం అని తెలిసిందే. ఇది మాత్రమే కాకుండా యూఏఈ 206 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించింది. టీ20ల్లో యూఏఈకి ఇదే అతిపెద్ద పరుగుల వేట. యూఏఈ ఇంతకు ముందు ఎప్పుడూ ఇలా చేయలేదు. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ కెప్టెన్ మహ్మద్ వసీం ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అటువంటి పరిస్థితిలో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 205 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ తరఫున తంజిద్ హసన్ అత్యధికంగా 59 పరుగులు చేశాడు. యూఏఈ తరఫున మహ్మద్ జవాదుల్లా అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు. 206 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే ఈ మ్యాచ్‌లో యూఏఈ ఓపెనర్ మహ్మద్ వసీం తన జట్టు తరఫున కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడాడు. మహ్మద్ వసీం 42 బంతులు ఎదుర్కొని 82 పరుగులు చేశాడు. 195.24 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. వసీం తన ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 5 సిక్సర్లు కొట్టాడు. జోహెబ్ ఖాన్ కూడా 38 పరుగులు చేసి తన కెప్టెన్‌కు మద్దతు ఇచ్చాడు. చివరి ఓవర్లో యూఏఈ విజయానికి 12 పరుగులు అవసరం కాగా.. ఈ లక్ష్యాన్ని యూఏఈ కేవలం 19.5 ఓవర్లలోనే చేరుకుంది. యూఏఈ ఒక బంతి మిగిలి ఉండగానే మ్యాచ్ గెలిచింది. మ్యాచ్ గెలిచిన తర్వాత యూఏఈ ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటున్నారు. బంగ్లాదేశ్ తరఫున షోరిఫుల్ ఇస్లాం, నహిద్ రాణా, రిషాద్ హుస్సేన్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో చివరి, నిర్ణయాత్మక మ్యాచ్ మే 21న షార్జాలో జరగనుంది.



# దిగ్వేష్ రాఠీకి జరిమానా.. నిషేధం!



**లక్నో:** ఇకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన IPL 2025 61వ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ, దిగ్వేశ్ సింగ్ రాఠీ మధ్య వివాదం నెలకొంది. ఇద్దరు ఆటగాళ్లు నోటికి పని చెప్పారు. అంపైర్లు, జట్ల తోటి ఆటగాళ్ళు వారిని ఆపకపోతే పరిస్థితి ఇంకా దిగజారేది. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ 8వ ఓవర్ మూడవ బంతికి సన్‌రైజర్స్ ఓపెనర్ అభిషేక్ శర్మను ఔట్ చేశాడు. తర్వాత తన నోట్‌బుక్ సెలబ్రేషన్ చేయడంతో గొడవ మొదలైంది. పేపర్లో రాసిపెట్టాను, ఇక నువ్వు వెళ్లిపో అన్నట్లు బౌలర్ దిగ్వేష్ చేసిన చర్యతో అభిషేక్ శర్మకు కోపం వచ్చింది. దాంతో ఇరువురి మధ్య హీటింగ్ వాగ్వాదం జరిగింది. అయితే ఇద్దరు ఆటగాళ్లు ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించడంతో బీసీసీఐ చర్యలు చేపట్టింది. దిగ్వేశ్‌కు ఇంతకు ముందు ఎవరికీ ఇవ్వని విధంగా శిక్ష విధించి షాకిచ్చింది. లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఇకానా క్రికెట్ స్టేడియంలో సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ నియమావళిని ఉల్లంఘించాడు. అందుకుగానూ అతడి మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించాం" అని తెలిపింది. ఓ మ్యాచ్ సైతం నిషేధం విధించింది. 2025లో 2.5వ చాప్టర్ కింద బౌలర్ దిగ్వేశ్ రాఠీ చేసిన మూడవ లెవెల్ 1 నేరం. అతను 2 డెమెరిట్ పాయింట్లు కోల్పోయాడు. ఇంతకు ముందు 3 డెమెరిట్ పాయింట్లు కోల్పోయాడు. 01 ఏప్రిల్, 2025న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒక డిమెరిట్ పాయింట్, 04 ఏప్రిల్, 2025న ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 2 డిమెరిట్ పాయింట్లు అతడి ఖాతాలో ఉన్నాయి. ఒకే సీజన్‌లో స్పిన్నర్ దిగ్వేశ్ రాఠీ ఖాతాలో 5 డిమెరిట్ పాయింట్లు ఉన్నాయి. దాంతో లక్నో స్పిన్నర్ దిగ్వేశ్‌పై ఒక మ్యాచ్ నిషేధం విధించారు. దిగ్వేశ్ రాఠీ లక్నో సూపర్ జెయింట్స్ అడనున్న నెక్స్ట్ మ్యాచ్‌లో అందుబాటులో ఉండడు. LSG తరువాతి మ్యాచ్ మే 22, 2025న అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో ఆడనుంది. ఓ మ్యాచ్ నిషేధం కారణంగా దిగ్వేష్ ఆ మ్యాచ్ ఆడటం కుదరదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మపై కూడా చర్యలు తీసుకున్నారు. IPL నియమావళిని ఉల్లంఘించినందుకు అభిషేక్‌కు మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. ఈ సీజన్‌లో 2.6వ చాప్టర్ కింద ఇది అభిషేక్ శర్మకు మొదటి లెవెల్ 1 తప్పిదం. దాంతో అతడి ఖాతాలో ఒక డిమెరిట్ పాయింట్ పడింది. లక్నోతో జరిగిన మ్యాచులో సన్‌రైజర్స్ ఘన విజయం సాధించింది. మరోవైపు SRH విజయంతో లక్నో ప్లే ఆఫ్ అవకాశాలకు గండి కొట్టింది. దాంతో తాను ఇంటిదారి పడుతూ, అటు పంత్ సారథ్యంలోని లక్నోను సైతం లీగ్ స్టేజీకే పరిమితం చేసింది.




- రీతూ వర్మ

### రొమాంటిక్ థ్రిల్లర్ నేపథ్యంలో

# రీతూవర్మ దేవిక అండ్ డానీ వెబ్ సీరిస్

యంగ్ హీరోయిన్ మన తెలుగు అమ్మాయి రీతూ వర్మ తన అందం, అభినయంతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. స్కిన్ షోకి దూరంగా కథకు ప్రాధాన్యమున్న పాత్రలే చేస్తూ దూసుకెళ్తున్నారు రీతూ. రీసెంట్‌గా త్రినాథరావు నక్కిన దర్శకత్వంతో సందీప్ కిషన్ హీరోగా తెరకెక్కిన 'మజాకా' మూవీ తో విజయం సాధించింది. ఇక ఇదే హిట్ జోష్‌లో రీతూ ప్రజంట్ 'దేవిక అండ్ డానీ' అనే రొమాంటిక్ అండ్ థ్రిలింగ్ వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఈ మధ్యకాలంలో థ్రిలింగ్ వెబ్ సిరీస్‌ను చూడాటానికి ప్రేక్షకులు బాగా ఆసక్తి చూపిస్తున్నారు. అందుకే రెటింగ్‌లో కూడా థ్రిలింగ్ చిత్రాలు ముందు స్థానంలో ఉంటున్నాయి. ఇందులో భాగంగా రీతు వర్మ నటిస్తున్న ఈ 'దేవిక అండ్ డానీ' అనే థ్రిలింగ్ వెబ్ సిరీస్‌ను జాయ్ ఫిల్మ్స్ ఈ సిరీస్ నిర్మించగా.. రీతు తో పాటుగా శివ కందుకూరి, సూర్య వశిష్ట, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ ఎంతో ఆకట్టుకోగా తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిప ట్రైలర్ విడుదల చేశారు.ఇందులో రీతు వర్మ టీచర్ రోల్ లో డిఫరెంట్‌గా ఉండబోతున్నట్లు- తెలుస్తోంది. మొదట్లో కామెడీ నడిచి ఒక్కసారిగా వైలెన్స్ మొదలైంది.కానీ ఎక్కడ కూడా స్టోరీ లీక్ అవ్వకుండా ట్రైలర్ ను బాగా కట్ చేశారు. మొత్తానికి రొమాంటిక్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. కాగా ఈ చిత్రం జూన్ 6 నుంచి డిస్నీ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది.





# వార్-2 గ్లింప్స్ విడుదల

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్ మూవీ 'వార్ 2'లో నటిస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఎన్టీఆర్ మొదటిసారి బాలీవుడ్ సినిమాలో నటించనుండటంతో ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వచ్చిన వార్ సినిమాలో హృతిక్ రోషన్, -టైగర్ ష్రాఫ్ కలిసి నటించారు. ఈ రెండో భాగంగా తారక్ హృతిక్ తలపడనున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ చాలా వరకు పూర్తయ్యిందని తెలుస్తుంది. తాజాగా ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా వార్ 2 గ్లింప్స్ ను విడుదల చేశారు. ఈ మూవీ అప్ డేట్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎప్పటినుంచో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఎన్టీఆర్ కు బర్త్ డే విషెస్ తెలుపుతూ.. అదిరిపోయే వీడియోను విడుదల చేశారు. మె-ుత్తనికి ఆగస్ట్ 14 న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# కీరవాణిని సన్మానించిన పవన్ కళ్యాణ్

మన మూలాల నుంచి పుట్టిన వ్యక్తి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం అదృష్టంగా భావిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం, అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ అన్నారు. ఆయన కీలక పాత్రలో నటించిన హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు' క్రిష్ జాగర్లమూడి, ఏఎం జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం.కీరవాణి స్వరాలు సమకూర్చారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు కీరవాణి స్టూడియోను సందర్శించిన పవన్ కల్యాణ్ ఆయనను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. 'హరిహర వీరమల్లు' కోసం కీరవాణి చేసిన 'సలసల' పాటను 50 సార్లు విన్నా. పౌరుషం తగ్గితే సలసల పాట వింటే పౌరుషం వస్తుందని అన్నారు. తన జీవితాన్ని ప్రభావితం చేసిన అంశాలను కథలుగా మలిచి రాసిన పుస్తకాన్ని ఈ సందర్భంగా డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్‌కు కీరవాణి బహుమతిగా అందించారు. 'మీరు అందుకున్న ఆస్కార్ ఎక్కడ ఉంది' అంటూ ఆప్యాయంగా పవన్ అడగటంతో కీరవాణి తన గదిలోకి వెళ్లి తీసుకొచ్చి మరీ చూపించారు. ఆ అవార్డును పవన్ కల్యాణ్ తన చేతుల మీదుగా మరోసారి కీరవాణికి అందించారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణసంస్థ విడుదల చేసింది. ఏఎం రత్నం నిర్మాతగా వ్యవహరించిన 'హరి హర వీరమల్లు' జూన్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. నిధి అగర్వాల్ కథానాయిక. బాబీ డియోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.


# పట్టాలకెక్కిన తేజా సజ్జా మిరాయ్ మూవీ



హనుమాన్ సినిమాతో హీరోగా తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. దెబ్బకు మూడు వందల కోట్ల క్లబ్ లో జాయిన్ అయిపోయాడు. అయి-ంతే హనుమాన్ వచ్చి ఏడాది దాటిపోయింది. కానీ ఇంకో కొత్త మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకు రాలేకపోతున్నాడు. గత ఏడాది తేజ సజ్జా 'మిరాయ్' అనే ప్రాజెక్టుని ప్రకటించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ యాక్షన్-అడ్వెంచర్ లో, తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నాడు. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రస్టింగ్ అప్ డేట్ ఒకటి బయటకు వచ్చింది. నిర్మాత ముంబైలోని చారిత్రాత్మక గుహలలో సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ను ప్రారంభించాడు. తేజ సజ్జా తో పాటు-, కొంతమంది ప్రధాన పాత్రలు కూడా ఈ షెడ్యూల్ లో పాల్గొనబోతున్నారు. ఆగస్టులో విడుదల డేట్ అనుకోగా ఆ గడువుకు చేరుకోవడానికి సినిమాకు సంబంధించిన పనులు.. షెడ్యూల్ ప్రకారం స్పీడ్ గానే జరుగుతున్నాయి. ఇక రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ప్రతినాయకుడిగా, రితికా నాయక్ కథానాయికగా నటించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 8 వేర్వేరు భాషలలో 2డి మరియు 3డి ఫార్మాట్లలో గ్రాండ్ గా విడుదల అవుతుంది.




# ఎల్లమ్మ కోసం వేణు అష్టకష్టాలు



ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన 'బలగం' సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో చెప్పక్కర్లేదు. చిన్న పెద్ద తేడా లేకుండా పలేటూరు నుంచి బస్సులు కట్టుకొని వచ్చి మరీ ఈ మూవీని చూశారు ప్రేక్షకులు. మొత్తానికి ఇప్పటివరకు కమెడియన్‌గా ఉన్న వేణు.. మొదటి సినిమాతోనే ఒక ప్రత్యేక స్థానం నమ్మకం సంపాదించుకున్నాడు. దీంతో వేణు దర్శకుడిగా బిజీ అవుతాడని, బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తాడని అంతా అనుకున్నారు. కానీ..ఆయన 'ఎల్లమ్మ' అనే సినిమాను చేయాలనే సంకల్పంతో గత ఏడాది కాలంగా అదే స్క్రిప్ట్‌తో హీరోల చుట్టూ తిరుగుతున్నట్లు- తెలుస్తోంది. ముందుగా ఈ కథను నానికి వినిపించాడని, ఆయన ఆసక్తి చూపించినప్పటికి ఫైనల్ వర్షన్ నచ్చక పోవడంతో సున్నితంగా తిరస్కరించారట. దాంతో ఈ కథ తో శర్వానంద్ వద్దకు వేణు వేళ్లారట. ఆయన సైతం తిరస్కరించారని తెలుస్తోంది. హనుమాన్ హీరో తేజ సజ్జా ఆసక్తి చూపించినా, ఇతర కమిట్‌మెంట్స్ వల్ల ఇప్పట్లో చేయలేను అన్నారట. దీంతో ఫైనల్‌గా నితిన్ వద్దకు చేరుకుంది. ఆయన పూర్తి కథ విన్న తర్వాత ఓకే అన్నారు, త్వరలోనే ఒప్పందాలు సైతం పూర్తి అవ్వబోతున్నాయట. ఇందులో భాగంగా తాజాగా వేణు ఈ మూవీకి సంబంధించిన అప్ డేట్ ఇచ్చారు.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 'ఎల్లమ్మ' అంటూ స్క్రిప్ట్ బుక్ పట్టుకుని పిక్ షేర్ చేశాడు వేణు. మొత్తానికి గట్టిగా ప్లాన్ చేశాడు. రెండో సినిమా కూడా భారీ విజయం సాధించేలా ఉంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజ్ ఈ సినిమాను తన బ్యానర్‌లో నిర్మిస్తున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463